ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/


www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
గురువారం 16 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 284 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నీటి కేటాయింపులలో బలంగా వాదనలు వినిపించండి : రేవంత్ రెడ్డి



## సాగు చేయని భూములకు
# రైతు భరోసా ఇవ్వం

### రైతు భరోసా స్కీమ్ నుంచి పక్కనపెట్టాలని ప్రభుత్వం నిర్ణయం




**హైదరాబాద్, జనవరి 15 (అక్షరం న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. పలు అంశాలలో మార్పులు చేర్పులు చేస్తోంది ప్రభుత్వం. ఇప్పుడు తెలంగాణలో రైతు భరోసా స్కీమ్ అమలు కాబోతుంది. ఈనెల 26వ తేదీన ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించగా, అందుకు మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో ఈ పథకం అందించబోమని ప్రభుత్వం తేల్చి చెప్పింది. అయితే రైతు భరోసా పథకం పొందాలంటే భూమి సాగు ఉండాల్సి ఉంటుంది. సాగులో లేని భూములను రైతు భరోసా స్కీమ్ నుంచి పక్కనపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకాన్ని పకడ్బందీగా

మిగతా 2లో..



# ఆర్ఎస్ఎస్ బాటలో బీఆర్ఎస్


**ఆరెస్సెస్ భావజాలంతో ప్రజల్లోకి వెళ్లడానికి బీఆర్ఎస్ యత్నం**
**కాంగ్రెస్‌పై బీజేపీ చేసే ఆరోపణలే ఆ పార్టీ తెలంగాణలో చేస్తోంది**
**ఆరెస్సెసతో కాంగ్రెస్‌ది సిద్ధాంతపరమైన వైరుధ్యం**
**సంఘ్‌కు, స్వాతంత్ర్య పోరాటానికి అసలు సంబంధమే లేదు**
**మోదీ.. భాగవత్ వైపా? స్వాతంత్ర్య సమరయోధుల వైపా?**
**కాంగ్రెస్ కొత్త కార్యాలయం దేశ ప్రయోజనాలకు వేదిక కానుంది**
**కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం**
**హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, దామోదర**

**న్యూఢిల్లీ, జనవరి 15 (అక్షరం న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ 'బీఆరెస్సెస'గా మారిందని, ఆరెస్సెస్ భావజాలంతో ప్రజల్లోకి వెళ్లేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీజేపీ ఏ ఆరోపణలు చేస్తోందో.. తెలంగాణలో బీఆర్ఎస్ కూడా అవే ఆరోపణలు చేస్తోందన్నారు. బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్లు ఆరెస్సెస్‌తో కాంగ్రెస్‌ది సిద్ధాంతపరమైన వైరుధ్యమని చెప్పారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆరెస్సెస్ ఏనాడూ, ఎలాంటి పోరాటం చేయలేదని, ఆ సంస్థలోని వ్యక్తులు ఎలాంటి త్యాగాలు చేయలేదని విమర్శించారు. స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రశంసించేందుకు, ప్రజలకు చెప్పేందుకు ఆరెస్సెస్ సిద్ధంగా లేదని, స్వాతంత్ర్య పోరాటాన్ని వక్రీకరించడమే వాళ్ల వాస్తవ సిద్ధాంతమని విమర్శించారు. ఆర్ఎసఎస్ చీఫ్ మోహన్ భాగవత్



## సుప్రీంకోర్టులోనూ కేటీఆర్‌కి
# నో రిలీఫ్..

### ఫార్ములా ఈ కేసులో పూర్తిస్థయి విచారణకు లైన్ క్లియర్..!




# మళ్లీ నోటీసులు..

### విచారణకు రాలేనన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 15 (అక్షరం న్యూస్)** హుజురాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డికి మసాబ్ ట్యాంక్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. గురువారం విచారణకు హాజర కావాలని ఆ నోటీసుల్లో పోలీసులు స్పష్టం చేశారు. అయితే ఈ నోటీసులపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తెలంగాణ భవన్‌లో బుధవారం స్పందించారు. తాను గురువారం కరీంనగర్ కోర్టుకు హాజరు కావాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో జనవరి 17వ తేదీన అంటే.. శుక్రవారం విచారణకు హాజరవుతానని మాసాబ్ ట్యాంక్ పోలీసులకు ఆయన వివరణ ఇచ్చారు.

మిగతా 2లో..



## తెలంగాణకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.


2లో..

## తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీలు..




**హైదరాబాద్, జనవరి 15 (అక్షరం న్యూస్)** తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తులను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం బుధవారం ప్రకటన విడుదలచేసింది.. సీనియర్ న్యాయవాదులైన జస్టిస్ రేణుక యర, జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి, జస్టిస్ మధుసూదన్ రావును రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నియమించారు.. జస్టిస్ రేణుక యర, జస్టిస్ నర్సింగ్ రావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి,

## ఎకో టూరిజం హబ్ ను ఏర్పాటు చేయండి.

### కేంద్ర మంత్రికి శ్రీధర్ బాబు వినతి

**న్యూఢిల్లీ, జనవరి 15 (అక్షరం న్యూస్)** పెద్దపల్లి జిల్లాలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎకో టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర శకావత్ ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కోరారు. బుధవారం కేంద్రమంత్రిని కలిసి రామగిరి కోటను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు.త్రివేణి సంఘమంలో ఉన్న కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి పరచాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో ఎకో టూరిజం హబ్ ను ప్రపంచంలోనే ప్రఖ్యాతి చెందేవిధంగా ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు.

మిగతా 2లో..



### తెలంగాణ ఉమ్మడి ప్రవేశ పరీక్షల తేదీలు
# వచ్చేశాయ్



2లో..

### తెలంగాణ ప్రజలకు కేటీఆర్
## క్షమాపణ చెప్పాల్సిందే
### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



## సాగు చేయని భూములకు

# రైతు భరోసా ఇవ్వం

అమలు చేయాలని నిర్ణయించింది.
సాగు యోగ్యత లేని భూములకు రైతు భరోసా స్కీమ్‌లో సాయం అందించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని మార్గదర్శకాల్లో కూడా పేర్కొంది. సాగుకు యోగ్యమైన భూములకు రైతు భరోసా కింద.. ఎకరానికి రూ.12 వేలు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సాగు చేసే ఎన్ని ఎకరాలకైనా రైతు భరోసా ఇస్తామని తెలిపారు. అయితే సాగు చేయని భూముల వివరాలను గ్రామ సభల్లో ప్రదర్శించాలని కలెక్టర్లను ఆదేశించింది.
సాగు చేయని వాటిని ఎలా గుర్తిస్తారు..?
రైతు భరోసా పథకం కింద సాగు చేసే ప్రతి భూమికు ప్రభుత్వం ఎకరాకు రూ.12 సాయం అందించనుంది.
వ్యవసాయానికి యోగ్యం కాని భూములు, అంటే రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్ల నిర్మాణంలో కోల్పోయిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, నాలా కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు చేసిన భూములు, పరిశ్రమలకు తీసుకున్న భూములు, రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన భూములకు రైతు భరోసా వర్తించదని గుర్తించుకోండి.
వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలకు సంబంధించి.. రెవెన్యూ అధికారులు గ్రామాల వారీగా సమాచారాన్ని సేకరించి గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరిస్తారు.
సాగు యోగ్యత లేని భూములను గుర్తించేందుకు ఫీల్డ్ వెరిఫికేషన్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు సేకరిస్తారు. ఈ బృందంలో రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్ అధికారులు ఇందులో ఉంటారు. సాగు చేయని భూములను గుర్తిస్తారు.పంచాయతీ కార్యదర్శి, ఏవోలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫీల్డ్ వెరిఫికేషన్ బృందం లీడర్స్‌గా ఉంటారు. ఈ బృందంలో రెవెన్యూ విలేజ్ అసిస్టెంట్, ఫీల్డ్? అసిస్టెంట్?, ఆర్‌ఏ, ఏఈవోలు సభ్యులుగా ఉంటారు. జిల్లా కలెక్టర్? సారథ్యంలోని డీఏవోలు, ఎంపీడీవోలు తదితర ఉన్నతాధికారులు ఈ బృందాలను పర్యవేక్షిస్తాయి.ఈ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నాన్ అగ్రికల్చర్(వ్యవసాయేతర) భూములను గుర్తిస్తారు. సర్వే నెంబర్ల ఆధారంగా వివరాలు సేకరిస్తారు. ఆర్వోఆర్, పట్టాదారు పాస్?పుస్తకాల జాబితాను పరిశీలిస్తారు. భూ భారతి పోర్టల్ నుంచి జాబితా, విలేజ్? మ్యాప్, శాటిలైట్ మ్యాప్?ల ఆధారంగా పరిశీలిస్తారు. అన్నింటిని బేరీజు వేసి వ్యవసాయ యోగ్యంకాని భూముల జాబితాను రూపొందిస్తారు.అధికారులు రూపొందించే జాబితాలు తప్పనిసరిగా గ్రామ సభల ముందు పెడుతారు. ఇందులో ఆయా భూముల వివరాలను ప్రదర్శిస్తారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే కూడా పరిశీలిస్తారు. ఈ మొత్తం వివరాల సేకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత గ్రామ సభ ఆమోదముద్ర వేస్తుంది.గ్రామాల వారీగా జాబితాలను గుర్తించి.. వ్యవసాయ యోగ్యంకాని భూముల పట్టికను ఫైనల్ చేస్తారు. ఈ భూములకు రైతు భరోసా అందించరని గుర్తించుకోండి. క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియ జనవరి 16 నుంచి ప్రారంభం కానుంది. జవరి 25లోపు ఈ ప్రక్రియను పూర్తి చేసి జనవరి 26 నుంచి రైతు భరోసా స్కీమ్ ను ప్రభుత్వం ప్రారంభించనుంది.

# ఆర్‌ఎస్‌ఎస్ బాటలో బీఆర్‌ఎస్

సంబంధం లేదని అన్నారు. మోహన్ భాగవత్ ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపనతోనే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్య పోరాటాన్ని ఎవరైనా వక్రీకరిస్తే వారిపై చట్టపరమైన విచారణ చేయాలని, ఆ క్రమంలోనే మోహన్ భగవత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీని తను డిమాండ్ చేసినట్లు తెలిపారు. ప్రధాని మోదీ భాగవత్‌తో ఉన్నారా లేక దేశ స్వాతంత్ర్య సమరయోధుల వెంట ఉండి భాగవత్‌పై చర్యలు తీసుకుంటారా.. అనేది స్పష్టం చేయాలని రేవంత్ డిమాండ్ చేశారు. బీజేపీ నేతలు కాంగ్రెస‌పై తప్పుడు ఆరోపణలు చేస్తూ భాగవత్ వ్యాఖ్యలను తక్కువ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ వాళ్లు తప్పుడు ఆరోపణలు చేయడంలో ఉద్ధండులని, అందుకే ఆ పార్టీని తాము భారతీయ ఝూటా పార్టీ అంటున్నామని రేవంత్ ఎద్దేవా చేశారు.

140 ఏళ్ల తర్వాత సొంత కార్యాలయం.. నిస్వార్థ సేవకు నిదర్శనం

భారత్‌ను బలమైన, శక్తివంతమైన దేశంగా మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ నూతన కేంద్ర కార్యాలయం వేదికగా ప్రణాళికలు రూపుదిద్దుకుంటాయని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యాలయం దేశ ప్రయోజనాలకు వేదిక కాబోతుందన్నారు. దేశంలోని దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనార్టీలు, బలహీనవర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం 140 ఏళ్లుగా కృషి చేస్తోన్న కాంగ్రెస్.. ఇన్నేళ్లకు సొంత కార్యాలయాన్ని నిర్మించుకుందన్నారు. అంటే కాంగ్రెస్ పార్టీ ఎంత నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసిందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. 40 ఏళ్ల కింద ఆవిర్భవించిన బీజేపీ, 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ ఆర్థిక స్థితిగతులను పరిశీలించినా ఇది అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం దేశ ప్రజలకు పండుగ రోజని రేవంత్ అభిప్రాయపడ్డారు. కొత్త భవనంలోకి కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం మారడాన్ని చరిత్రాత్మక ఘట్టంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివర్ణించారు. కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన కూడా పాల్గొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం, రాహుల్ గాంధీ ప్రధాని అవడం ఖాయమన్నారు. కాగా, పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల, ఏఐసీసీ కోఆర్డినేటర్ కొప్పుల రాజు, ఎంపీలు మల్లు రవి, సురేష్ షెట్కార్, రఘువీర్‌రెడ్డి, పార్టీ నేతలు గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి, వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలో కాంగ్రెస్ ఆఫీసులపై దాడులు

తెలంగాణలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో బీఆర్‌ఎస్ వాళ్లు పోలీసులతో కలిసి కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు చేశారని రేవంత్ అన్నారు. తాము ఆలా చేయడం లేదని చెప్పారు. బీఆర్‌ఎస్ నుంచి తాము నేర్చుకోవాల్సింది ఏమీ లేదన్నారు. ఎక్కడైనా, ఎవరిపైన అయినా దాడులు జరిగితే పోలీసులు చర్యలు చేపడతారని, శాంతి భద్రతల సమస్య తలెత్తితే పోలీసులు జోక్యం చేసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో చట్టం ప్రకారం పాలనను కొనసాగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని స్పష్టం చేశారు. ఎక్కడైనా తప్పు జరిగితే దానిని సరిదిద్దుకొంటున్నామని చెప్పారు.
నేడు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ భేటీ

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి గురువారం పలువురు కేంద్ర మంత్రులతో సమావేశం కానున్నారు. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌తోపాటు ఇతర మంత్రులతో భేటీ అయ్యే అవకాశం ఉంది.

## సుప్రీంకోర్టులోనూ కేటీఆర్‌కి

# నో రిలీఫ్..

హైదరాబాద్, జనవరి 15 (అక్షరం న్యూస్)

మాజీ మంత్రి కేటీఆర్‌కు కోర్టు కష్టాలు కొనసాగుతున్నాయి. ఫార్ములా-ఈ రేసుకు సంబంధించి తనపై పెట్టిన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించినా కేటీఆర్‌కు ఊరట దొరకలేదు. అరెస్టు చేయకుండా రక్షణ కల్పించలేమని, విచారణ జరిగేతీరాలని వ్యాఖ్యానించింది. హైకోర్టు ఆదేశాల్ని పరిశీలించాలంటూ ఈనెల 8న సుప్రీంకోర్టు మెట్లెక్కారు కేటీఆర్. తమ వాదనలు కూడా వినాలంటూ తెలంగాణ ప్రభుత్వం అప్పట్లోనే కెవియట్ పిటిషన్ దాఖలు చేసింది. కేసులో కేటీఆర్ %ఊ%-1గా ఉండడంతో సుప్రీంకోర్టు విచారణపై సహజంగానే ఆసక్తి పెరిగింది.

జస్టిస్ బేలా ఎం.త్రివేది ధర్మాసనం ఎదుట.. తెలంగాణ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు ముకుల్ రోహత్గి. పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతోందని.. ఈ సమయంలో కేసు కొట్టివేత తగదని కోర్టుకు చెప్పారు. కానీ.. ప్రొసీజర్ ఉల్లంఘన జరిగి ఉండొచ్చు తప్ప.. కేటీఆర్ ఎక్కడా ఆర్థిక లబ్ది పొందలేదని, పాలసీ డెసిషన్‌ని మాత్రమే అమలు చేశారని వాదించారు డిఫెన్స్ లాయర్. రాజకీయ ప్రోద్బలంతో ప్రత్యర్థులు పెట్టిన కేసు కనుక.. కొట్టివేసి తమ క్లయింట్‌కు రిలాక్సేషన్ ఇవ్వాలని వేడుకున్నారు కేటీఆర్ తరఫు అడ్వొకేట్. కానీ.. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకునే ప్రసక్తే లేదని, లోతైన విచారణ జరగాల్సిందేనని తేల్చేసింది సుప్రీంకోర్టు. అవసరమైతే మళ్లీ హైకోర్టుకు వెళ్లే అవకాశం ఇవ్వాలన్న కేటీఆర్ వినతిని కూడా తిరస్కరించింది.
తనపై నమోదైన %ఖీ×=%ని కొట్టేయాలంటూ వేసిన క్వాష్ పిటిషన్‌ను విధిలేని పరిస్థితుల్లో కేటీఆర్ వెనక్కు తీసుకోవాల్సి వచ్చింది. దీంతో.. కేసును డిస్మిస్ చేస్తున్నట్టు స్పష్టం చేసింది సుప్రీంకోర్టు. ఆవిధంగా కేటీఆర్ క్వాష్ పిటిషన్ ఎపిసోడ్ అడ్డం తిరిగింది.

# మళ్లీ నోటీసులు

గతంలో బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ విధులను అడ్డుకోవడంతోపాటు బెదిరింపులకు కౌశిక్ రెడ్డి పాల్పడ్డారు. దీంతో ఈ వ్యవహారంపై బంజారాహిల్స్ పీఎస్‌లో ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ ఫిర్యాదు చేశారు. దీంతో కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక ఈ కేసులో దర్యాప్తు అధికారిగా మసాబ్ ట్యాంక్ ఇన్‌స్పెక్టర్‌ను పోలీస్ ఉన్నతాధికారులు నియమించారు. అందులోభాగంగా విచారణకు హాజరు కావాలంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు.

మరోవైపు జనవరి 12వ తేదీ.. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పాల్గొన్నారు. ఆ క్రమంలో సంజయ్‌ను ఉద్దేశించి కౌశిక్‌రెడ్డి చేసిన కామెంట్ల కారణంగా వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అది కాస్తా స్వల్ప ఘర్షణకు దారి తీసింది. ఈ ఘటన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమక్షంలో జరిగింది. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఎమ్మెల్యే సంజయ్ ఫిర్యాదు చేశారు. తనపై కౌశిక్‌రెడ్డి దుర్భాషలాడారని ఆ ఫిర్యాదులో సంజయ్ స్పష్టం చేశారు. తాను ప్రజా సమస్యలపై మాట్లాడుతున్న సమయంలో కౌశిక్ రెడ్డి.. తనను అడ్డుకున్నారని చెప్పారు. దీంతో కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను ఎమ్మెల్యే సంజయ్ కోరారు.

కరీంనగర్ ఆర్డీవో ఇచ్చిన ఫిర్యాదుతో పాటు, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పీఏలు కౌశిక్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. దీంతో కౌశిక్ రెడ్డిపై బీఎన్‌ఎస్ యాక్టు 132, 115 (2), 352, 292 కేసులు నమోదు చేశారు. మరో ఫిర్యాదు కూడా నమోదు కావడంతో ఆయనపై 126 (2),115(2) సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.దీంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై మూడు వేర్వేరు కేసులు నమోదయ్యాయి.

ఈ నేపథ్యంలో కరీంనగర్ పోలీసులు కౌశిక్ రెడ్డి అరెస్ట్‌కు ఉపక్రమించారు. అదీకాక గత కొంత కాలంగా కౌశిక్ రెడ్డి వివాదాలకు కేరాఫ్ అడ్రస్?గా ఉంటున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నేతలకు ఆయన సవాళ్లు విసురుతోన్నారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో వివాదం చోటు చేసుకుంది. దీంతో ఆయన సైతం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కౌశిక్ రెడ్డిపై రాయదుర్గం పోలీసులు 132, 351 (2) బీఎన్‌ఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. అలాగే ఈ ఏడాది జనవరి 10వ తేదీన 'గేమ్ చేంజర్' చిత్రం విడుదల సందర్భంగా టికెట్ ధరల పెంపు నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇవి సంచలనంగా మారాయి. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కరీంనగర్ త్రీ టౌన్ పీఎస్‌లో కాంగ్రెస్ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో కౌశిక్ రెడ్డిపై మరో కేసు నమోదయింది.

ఇక బుధవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ డబ్బులకు అమ్ముడు పోయిన ఓ బ్రోకర్ ఒక దొంగ అంటూ మండిపడ్డారు. పార్టీ మారిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను తమ పార్టీ కార్యకర్తలు రాళ్లతో కొడతారని హెచ్చరించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టాలంటూ గతంలో పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారన్నారు. గతంలో జూపల్లి కృష్ణారావు మంత్రిగా ఉన్న సమయంలో ఇదే రేవంత్ రెడ్డి మైకు గుంజుకున్నాడని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఆ ఇద్దరికి సిగ్గులేదన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, ఆయన క్యాబినెట్‌లో మంత్రిగా జూపల్లి కృష్ణారావు ఉన్నారని చెప్పారు.

# తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీలు..

జస్టిస్ మధుసూదన్ రావు పేర్లను ఇటీవల సుప్రీంకోర్టు కొలిజియం సిఫార్సు చేయగా.. రాష్ట్రపతి ఆమోద ముద్రవేశారు.తెలంగాణ హైకోర్టుకు కొత్త జడ్జిల నియమించేందుకు సుప్రీంకోర్టు కొలీజియం జనవరి 11న సమావేశంలో ఈ నలుగురి పేర్లను ఫైనల్ చేసింది.. అనంతరం కొలీజియం రాష్ట్రపతి సిఫార్సు చేసినట్లు ప్రకటనలో తెలిపింది..

## తెలంగాణ ప్రజలకు కేటీఆర్

# క్షమాపణ చెప్పాల్సిందే

హైదరాబాద్, జనవరి 15 (అక్షరం న్యూస్)

ఫార్ములా-ఈ కార్ రేస కేసులో సుప్రీంకోర్టు తీర్పుపై తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. సుప్రీంకోర్టు తీర్పు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు చెంపపెట్టని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజల సొమ్ము దోచుకున్న కేటీఆర్.. కుంభకోణం లేదు లంబకోణం లేదని అన్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. ప్రజాధనం దుర్వినియోగం చేసిన వాళ్లపై చర్యలు తీసుకుంటే అక్రమ కేసులు అంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసిన వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని ప్రభుత్వ విప్ తేల్చి చెప్పారు. ఇందుకు కోర్టులూ ప్రభుత్వానికి సహకరించడం సంతోషంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో లాగా ఇళ్ల తలుపులు విరగొట్టి మరీ అరెస్టులు చేయడం లేదని ఆయన విమర్శించారు.

తనపై తప్పుడు కేసులు నమోదు చేశారని కేటీఆర్ చెప్తున్నారని, ఇప్పుడు ఉన్నత న్యాయస్థానం తీర్పుపై తెలంగాణ ప్రజలకు ఆయన ఏం సమాధానం చెప్తారంటూ ప్రశ్నించారు. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని హైకోర్టును కేటీఆర్ ఆశ్రయించారని, అందుకు న్యాయస్థానం నిరాకరించిందని శ్రీనివాస్ గుర్తు చేశారు. దీనిపై ఆయన ఉన్నత న్యాయస్థానానికి వెళ్లినా సుప్రీంకోర్టు తన తీర్పుతో కేటీఆర్‌కు చెంపదెబ్బ కొట్టినట్లయ్యిందని ఆయన ఎద్దేవా చేశారు. ఏసీబీ, ఈడీ నమోదు చేసిన కేసుల్లో న్యాయం ఉందని అందుకే కోర్టులు కేటీఆర్‌కు అనుకూలంగా తీర్పు ఇవ్వలేదని శ్రీనివాస్ చెప్పారు.

ఈ కేసుల్లో కేటీఆర్ ఇప్పటివరకూ చేసిన హంగామాకు, చేస్తున్న దానికి సైతం బహిరంగ క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కాగా, ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నేడు విచారణ చేపట్టిన ధర్మాసనం హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకోలేమంటూ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## తెలంగాణ ఉమ్మడి ప్రవేశ పరీక్షల తేదీలు

# వచ్చేశాయ్

హైదరాబాద్, జనవరి 15 (అక్షరం న్యూస్)

తెలంగాణలో 2025-26 విద్యా సంవత్సరానికి నిర్వహించనున్న వివిధ ప్రవేశ పరీక్షల తేదీలను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ కామన్ ఎంట్రన్స్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం.. ఏప్రిల్ 29 నుంచి ఈఏపీసెట్ జరగనుంది. ఏప్రిల్ 29, 30 తేదీల్లో ఈఏపీసెట్ (అగ్రికల్చర్, ఫార్మసీ) పరీక్షలు జరగనున్నాయి. మే 2 నుంచి 5 వరకు ఈఏపీసెట్ (ఇంజినీరింగ్) పరీక్షలను నిర్వహించనున్నారు.
ఇక మే 12న తెలంగాణ ఈసెట్, జూన్ 1న ఎడ్‌సెట్, జూన్ 6న లాసెట్, పీజీఎల్ సెట్, జూన్ 8, 9 తేదీల్లో ఐసెట్, జూన్ 16 నుంచి 19 వరకు పీజీఈసెట్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ప్రవేశ పరీక్షల తేదీలను ఉన్నత విద్యా మండలి బుధవారం (జనవరి 15) విడుదల చేసింది. ఈ పరీక్షలకు జేఎన్‌టీయూ(హెచ్), ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలు కన్వీనర్‌లుగా వ్యవహరించనున్నాయి. పలు ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశానికి ఈ ప్రవేశ పరీక్షలను ఉన్నత విద్యా మండలి ప్రతీ యేటా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పూర్తి వివరాలను ఈ కింది షెడ్యూల్‌లో తెలుసుకోవచ్చు.

# నీటి కేటాయింపులలో బలంగా వాదనలు వినిపించండి : రేవంత్ రెడ్డి

ఢిల్లీ: తెలంగాణకు అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్‌ఆర్‌డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయంపై కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-%××% (కేడబ్ల్యూడీటీ-%××%) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్‌ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఏపీఆర్‌ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య చేపట్టాలని సూచించిందని సీఎం తెలిపారు.

కేడబ్ల్యూడీటీ-%××% తదుపరి విధివిధానాలపై (ఫర్దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటువంటి స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు.
ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేప్టటడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్‌ఎంబీ, కేఆర్‌ఎంబీ) తెలంగాణ తరపున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.
ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్‌ఎంబీ, కేఆర్‌ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు.



## తెలంగాణకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.

హైదరాబాద్, జనవరి 15 (అక్షరం న్యూస్)

సూర్యాపేట లేదా ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ రానున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మహేశ్ గౌడ్ వెల్లడించారు. ఇవాళ (బుధవారం) ఏఐసీసీ కేంద్ర కార్యాలయం "ఇందిరా భవన్" ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి టీపీసీసీ చీఫ్ ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. జనవరి నెలాఖరు లోపే తెలంగాణలో నామినేటెడ్, కార్పొరేషన్ల ఛైర్మన్ పదవులు భర్తీ చేయనున్నట్లు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన విషయాన్ని వెల్లడించారు. కష్టపడి పనిచేస్తూ ప్రజల్లో ఉన్న వారికే పార్టీ పదవులు దక్కుతాయని టీపీసీసీ చీఫ్ చెప్పారు. అలాగే తెలంగాణ క్యాబినెట్ విస్తరణ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, అధిష్ఠానం పెద్దలు నిర్ణయం తీసుకుంటారని ఆయన తెలిపారు. పీసీసీ కార్యవర్గ కూర్పుపై ఇవాళ్టి సమావేశంలో ఢిల్లీ పెద్దలతో చర్చ జరిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ పని తీరు భేషుగ్గా ఉందని పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రశంసించారని టీపీసీసీ చీఫ్ చెప్పారు. జీహెచ్‌హెంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కేసీ వేణుగోపాల్ దిశానిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు.
ఇదిలా ఉంటే.. రేపు ఉదయం 11 గంటలకు కేటీఆర్ ఈడీ విచారణకు కాబోతున్నారు. ఇప్పటికే ఏ2, ఏ3లుగా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్‌ఎన్ రెడ్డిని కూడా విచారించింది ఈడీ. వాళ్లిచ్చిన వాంగ్మూలాల ఆధారంగా కేటీఆర్‌ని ప్రశ్నించబోతోంది ఈడీ. ఏసీబీ విచారణ సమయంలో తనతో పాటు అడ్వొకేట్‌ను అనుమతించాలని కోర్టుకెక్కారు కేటీఆర్. కానీ.. ఈడీ విచారణకు మాత్రం అడ్వొకేట్ సాయం లేకుండా ఒంటరిగానే వెళ్లబోతున్నారు. ఈడీ అధికారులు కేటీఆర్‌పై సాయంత్రం దాకా ప్రశ్నల వర్షం కురిపించే అవకాశముంది. ఫార్ములా-ఈ లావాదేవీల్లో మనీలాండరింగ్ జరిగిందని, ఆర్బీఐ మార్గదర్శకాల్ని బేఖాతరు చేసి నిధుల మళ్లింపు చేశారన్నది ఈడీ మోపిన అభియోగం. ఇదిలా ఉంటే.. గురువారం ఈడీ విచారణ ముగిసిపోగానే.. ఏసీబీ మళ్లీ సీన్లోకి రాబోతోంది. మాజీమంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులిచ్చేందుకు సిద్ధమౌతున్నట్టు తెలుస్తోంది. ఫార్ములా ఈ-రేసు కేసులో జనవరి 9వ తేదీ తొలిసారి ఏసీబీ విచారణకు హాజరయ్యారు కేటీఆర్. ఎనభైదాకా ప్రశ్నలడిగారని, అరిగిపోయిన రికార్డుల్లా అడిగిందే అడుగుతున్నారని ఎద్దేవా చేసిన కేటీఆర్‌ను.. మళ్లీ ఇంటరాగేట్ చేసేందుకు రెడీ ఔతోంది ఏసీబీ. ఇలా.. ఊపిరి పీల్చుకునే గ్యాప్ ఇవ్వకుండా కేటీఆర్‌ని దర్యాప్తు సంస్థలు రౌండప్ చేయడంతో.. ఫార్ములా-ఈ రేస్ కేసు ఏ మలుపు తీసుకుంటుంది అన్న ఆసక్తి అంతకంతకూ పెరుగుతోంది.

## బాధితురాలికి సీఎం రిలీఫ్ చెక్ పంపిణీ



**శంకరపట్నం/కరీంనగర్/జనవరి 15/ అక్షరం న్యూస్..**

అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన మహిళ కు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బుధవారం శంకరపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో కన్నాపూర్ లో ఆడితం అనిత – జ్యోతి కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక చెక్కును గ్రామ,మండల శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులతో అందించారు.గ్రామ శాఖ అధ్యక్షుడు తాడికొండ సదానంద చారి మాట్లాడుతూ వేలాది మంది పేద,మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అడితం కుమారస్వామి,కాల్వ పాపిరెడ్డి మండల యూత్ కార్యదర్శి గండికోట రవి,యూత్ ఉపాధ్యక్షులు గొర్ల ఆంజనేయులు,కాటం సంపత్ రెడ్డి, కాల్వ మహేందర్ రెడ్డి,కాటం రవీందర్ రెడ్డి,వంగల రవీందర్ రెడ్డి,నూనె శ్రీకాంత్,అడితం ఐలయ్య లు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు

### -మండల స్పెషల్ ఆఫీసర్ నాగార్జున.



శంకరపట్నం/కరీంనగర్/జనవరి 15/ అక్షరం న్యూస్..

అర్హులందరికీ రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేస్తామని మండల స్పెషల్ ఆఫీసర్ నాగార్జున తెలిపారు.శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి వివిధ శాఖల అధికారులతో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ నాగార్జున హాజరయ్యారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ అర్హులందరికీ నూతన రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా మంజూరు చేస్తామన్నారు. ఈ నెల 16-20వ తేదీ లలో మండల పరిధిలోని 27 గ్రామపంచాయతీలలో ఫీల్డ్ వెరిఫికేషన్ జరుగుతుందని, ఈ నెల 20-24వ తేదీలలో 17 రెవిన్యూ గ్రామపంచాయతీ లలో గ్రామ సభలు ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులకు రైతు భరోసా ఎంపిక పారదర్శకంగా చేస్తారన్నారు.ఈ నెల 21-25 మధ్య డేటా ఎంట్రీ పూర్తవుతుందన్నారు. సర్కారు ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బత్తుల భాస్కర్,మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, ఎంపీఓ భాస్కర్,మిషన్ భగీరథ ఏఈ మొగిలయ్య, మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లు,పంచాయతీ కార్యదర్శులు, మండల పరిధిలోని ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

## ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో భాజపా మండల అధ్యక్షుడు అనిల్ కు ఘనంగా సన్మానం.



**శంకరపట్నం/కరీంనగర్ / జనవరి 15/అక్షరం న్యూస్..**

శంకరపట్నం మండలం జడ్పీహెచ్ఎం హైస్కూల్ మైదానంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంచెలంచెలుగా ఎదిగిన ప్రస్థానం ఒక పిన్న వయసుకుడు 27 సంవత్సరాల వయసులోనే ఎంపీటీసీగా ఎన్నికలో ఎంపిటిసి గా గెలుపొంది భాజపా మండల అధ్యక్షుడు అవడం.ఇటీవల నూతనంగా ప్రకటించిన మండల అధ్యక్షులు కేశవపట్నం గ్రామానికి చెందిన యువకుడు రెండవసారి మండలాధ్యక్షుడుగా ఎన్నికవ్వడం మనందరికీ గర్వకారణం అని ఆదర్శ యూత్ సీనియర్ క్రీడాకారులు అభివర్ణించారు.ఇట్టి ప్రస్థానం జాతీయస్థాయిలో ఉన్నత శిఖరాలలో ఎదిగి మన గ్రామ కీర్తి ప్రతిష్టలు జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతలు తేవాలని పలువురు వ్యాఖ్యాతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు ఘంటా మహిపాల్ ఆదర్శ యూత్ అధ్యక్షుడు చెరుకు శివకుమార్,సెక్రెటరీ అభిలాష్ గౌడ్ బొంగొని,వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వంగోజు సంపత్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పురేళ్ల ప్రశాంత్ గౌడ్,గుర్రం శ్రీకాంత్ గౌడ్,సముద్రాల సంపత్,తాళ్లపల్లి శ్రీనివాస్, షఫీ,వంశి, బొంగోని మధుకర్ గౌడ్, ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## దత్త పీఠాధిపతి ఆశీర్వచనం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ జనవరి 15 / అక్షరం న్యూస్ :-**

అత్యంత వైభవమైన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి యొక్క ఆశీర్వచనాలు ఏలూరులోని స్వామి యొక్క ఆశ్రమంలో పొందారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన సచ్చిదానంద స్వామిని కోరారు .

## సొంత గ్రామంలో ముఖ్య అనుచరుడుతో సంక్రాంతి వేడుకలు జరుపుకున్న రాష్ట్ర మంత్రి తుమ్మల.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ జనవరి 15/ అక్షరం న్యూస్ :-**

తెలంగాణ రాష్ట్ర మంత్రి అయిన తుమ్మల నాగేశ్వరరావు యువతతో మమేకమై తన ముఖ్య అనుచరుడైన పైడి వెంకటేశ్వరరావు తో సాంప్రదాయ దుస్తులను ధరించి స్వగ్రామమైన దమ్మపేట మండలం గండుగులపల్లిలో కాలినడకన గ్రామంలోని చిన్న, పెద్ద వారిని పలకరించుకుంటూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల రాష్ట్రానికి మంత్రివర్యులు అయినా తమ ఇంటి వద్దకు వచ్చి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్య అనుచరుడైన పైడి మాట్లాడుతూ ఎంత ఎదిగినా, ఏ స్థాయిలో ఉన్న తన రాష్ట్ర ప్రజలను, తమ అభిమానులను మరవని మహా మనిషి అని ఆయనకు మనస్ఫూర్తిగా సంక్రాంతి శుభాకాంక్షలు అని తెలిపారు.

## తాతకు తగ్గ మనవడు. చిన్న తుమ్మల.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ జనవరి 15/ అక్షరం న్యూస్ :-**



పువ్వు పుట్టగానే పరిమళిస్తుందనే అక్షర సత్యాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ముద్దుల మనవడు పండుగ రోజు నిరూపించుకున్నారు. ఇటీవల కాలంలో తుమ్మల నాగేశ్వరరావు పర్యటించి వరాల జల్లు కురిపించి ఏ నాయకుడు చేయనటువంటి మారుమూలకొండ రెడ్ల గ్రామానికి రోడ్డు మార్గమునకు శంకుస్థాపన చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు అంకురార్పణ చేసిన తుమ్మల మనవడు అభిమానులు ముద్దుగా పిలుచుకునే చిన్న తుమ్మల పూసుకుంట గ్రామంలో పట్వారి గూడెం మాజీ సర్పంచ్ కొయ్యల అచ్యుతరావు మరియు స్థానిక నాయకులతో కలసి కొండరెడ్లకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక గోండు వాసులు ఇంత చిన్న వయసులోనే అంతటి పెద్ద మనసు కలిగి ఉండటం తాత రక్తం ద్వారా వచ్చిందని చిన్నారికి తమ ఆచారం ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

## కనుమ రోజు పట్టణం ఖాళీ. వ్యాపారాలు లేక వెలవెలబోతున్న వ్యాపారస్తులు..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / జనవరి 15/ అక్షరం న్యూస్:-**

అత్యంత ప్రతిష్టాత్మకమైన సంక్రాంతి పండుగ మూడో రోజు కనుమ పండుగకు ఓ ప్రత్యేకత ఉంది. భోగి, మకర సంక్రాంతి, ఎంతో సంప్రదాయంగా జరుపుకునే ప్రజలు ఆఖరి రోజు అయిన కనుమనాడు ఎంతటి నిరుపేదయిన ముక్క కొరకాల్సిందే అంతటి పేరుగాంచిన కనుమ రోజు మండలంలో వెలవెలబోయే పరిస్థితి నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూత వేటులో ఉన్న దమ్మపేట మండల కేంద్రం ఆంధ్రకు తరలిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి సంక్రాంతి సంబరాలు లేకపోవడం వల్ల కోడిపందాల ప్రియులు, చిన్నా, పెద్ద ముఖ్యంగా యువత ఆంధ్రాలోని సంక్రాంతి సంబరాలు వీక్షించడానికి వెళ్లిపోవడంతో అనునిత్యం రద్దీగా ఉండే పట్టణ కేంద్రంలోని రహదారులు ఖాళీ అయ్యాయి. కనుమ రోజునే నమ్ముకున్న మాంసం వ్యాపారస్తులు, చాపల అంగడి వ్యాపారాలు లేక చదికలబడ్డాయి.

## కిక్కిరిసిన మటన్, చికెన్ షాప్ లు..

### ఉదయం నుంచే క్యూలో మాంసం ప్రియులు.

**సంగారెడ్డి^ / జహీరాబాద్^ / జనవరి 15 / అక్షరం న్యూస్**

జహీరాబాద్ న్యాల్కల్ కోహిర్ మొగుడంపల్లి ఝరాసంగం మండలాలలో సంక్రాంతి సందడి కొనసాగుతోనే ఉంది. ఇప్పటికే భోగీ, సంక్రాంతి పండుగలు ముగిశాయి. మూడవ రోజు కనుమ పండుగ అంటే నాన్ వెజ్ ప్రియులకు అత్యంత ప్రీతికరమైంది. సంకాంత్రి వేడుకల్లో భాగంగా చివరి రోజైన.. కనుమ నాడు నాన్ వెజ్ తినడం అనవాయితీగా వస్తుంది. కనుమ నాడు.. ముక్క లేనిదే ముద్దదిగదు అంటే అతిశయోక్తి కాదు. దీంతో జహీరాబాద్ న్యాల్కల్ మొగుడంపల్లి కోహీర్ ఝరాసంగం చికెన్, మటన్ సెంటర్లు ఉదయం నుంచి రద్దీగా మారాయి. చికెన్, మటన్ లతో పోటీగా అమ్ముడవుతున్నాయని తెలుస్తుంది.

ఇక ప్రతి ఏటా లానే ఈ ఏడాది కూడా నాన్ వెజ్ ప్రియులు.. చికెన్ సెంటర్ల దగ్గర క్యూ కట్టారు. వినియోగదారుల డిమాండ్ ను చికెన్ వ్యాపారులు అమ్మకాలు జరుపుతున్నారని సమాచారం అందుతుంది. మరోవైపు చికెన్,మటన్ లతో పోటీగా అమ్ముడవుతున్నాయి. పలు ప్రాంతాల్లో ముక్క కోసం రెండు గంటలకు పైగా క్యూలైన్?లోనే నిల్చుని ఉన్నామని నాన్ వెజ్ ప్రియులు చెబుతున్నారు. ఎప్పటికంటే ఇవాళ రష్ ఎక్కువగా ఉందని నాన్ వెజ్ ప్రియులు చెబుతున్నారు.




## కనుమ రోజు కమ్ముకున్న పొగమంచు



**సంగారెడ్డి^ / జహీరాబాద్^ / జనవరి 15 / అక్షరం న్యూస్**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిసర ప్రాంతాల్లో కనుమ పండుగ రోజు బుధవారం ఉదయం పొగమంచు దట్టంగా కమ్ముకుంది. దీంతో నియోజకవర్గం పరిధిలో గల 65వ నంబర్ జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనచోదకులు మార్గం స్పష్టంగా కనిపించకపోవటం మూలంగా రకరకాల ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు పలువురు వాహనచోదకులు విలేఖరులతో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు.

## సంక్రాంతి అంటే పతంగుల పండుగ కూడా..!



**సంగారెడ్డి^ / జహీరాబాద్^ / ఝరాసంగం / జనవరి 15 /అక్షరం న్యూస్**

ఝరాసంగం మండల కేంద్రంలో గల గ్రామంలో సంక్రాంతి వస్తోందంటే వాకిట రంగవల్లులు, తెల్లవారు జామున హరిదాసులు, తెల్లవారిన తర్వాత గొబ్బియల్లో పాటలు, మధ్యాహ్నానికి పతంగులు గాల్లో ఎగురుతాయి. ఇవన్నీ పండుగ రాకను సూచించే ఉల్లాసాలు. సంక్రాంతి పండుగకు ఇంతే ఉల్లాసంగా ఉత్సవాలు ఉత్సవంగా పిల్లలందరూ కలిసిమెలిసి జరుపుకుంనారు. సంక్రాంతి పండుగకు మనదేశంలో, జహీరాబాద్ ఝరాసంగం లో జరిగే పతంగుల ఉత్సవం అంటే పర్యాటకులు ఉరకలు వేస్తూ వస్తారు. ఝరాసంగం మండల కేంద్రంలో వేదికగా జరిగే ఈ వేడుకలకు జనవరి నుంచే ఏర్పాట్లు మొదలవుతాయి. జనవరి నాటికే పూర్తి స్థాయిలో ముస్తాబయి గ్రామంలో అందరూ కలిసిమెలిసి పతంగులు ఎగిర వేస్తారు.

## త్రాగు నిట్టి సమస్య తీర్చిన కె.ప్రసాద్ రెడ్డి

**సంగారెడ్డి^ / జహీరాబాద్^ / జనవరి 15 /అక్షరం న్యూస్**




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల్ పరిధిలో పైడిగుమ్మల్ గ్రామములోని త్రాగు నీట్టి సమస్యను తెలుసుకొన్న కె.ప్రసాద్ రెడ్డి ఆ గ్రామానికి గత మూడు నెలలుగా పని చేయని బోర్ మోటార్కి ఒకటి కొత్త హిస్టదర్ రెండు పాత హిస్టదర్లకు రిపేర్ చేయడానికి తన వంతు ఆర్థిక సాయం అందించాడు. కొన్ని పత్రిక కథనాలా ద్వారా విషయం తెలుసుకొన్న జహీరాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ నాయకుడు కె.ప్రసాద్ రెడ్డి కొన్ని క్షణాలలోనే ఆ గ్రామ పాత్రికేయ మిత్రులతో మాట్లాడి త్రాగు నిట్టి సమస్య తీర్చుడానికి కృషి చేశారు. గ్రామస్థులు, యువకులు మాకు త్రాగు నీరు సమస్య తీర్చిన ప్రసాద్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. త్వరలోనే పైడిగుమ్మల్ గ్రామానికి సందర్శించ్చానట్లు ఆయన తెలియజేశారు.

## డేంజర్ మూలమలుపులు

### 10 కిలో మీటర్లు ఎనిమిది మూలమలుపులు
### మూలమలుపుల వద్ద పెరిగిన పిచ్చిమొక్కలు
### సూచిక బోర్డులు కరువు

**సంగారెడ్డి^ / జహీరాబాద్^ / ఝరాసంగం / జనవరి 15 /అక్షరం న్యూస్**

ఝరాసంగం : ఆ రోడ్డు గుండా ప్రయాణించాలంటే... అడుగడుగునా మాలమాలుపులు, ఆపై రోడ్డు కు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరుకపోవడం తో ఎప్పుడూ ప్రమాదం సంభవిస్తుందోనన్నా భయాందోళనకు వాహన చోదకులు గురవుతున్నారు. సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు అరికట్టాల్సిన సంబందిత అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ఈ సంఘటన మం డల కేంద్రమైన ఝరాసంగం నుంచి క్రిష్ణాపూర్ గ్రామం వరకు 10 కిలో మీటర్లు 8 మూల మాలుపులు దర్శనమిస్తాయి. రోడ్డు కు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరుకపో వడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జ రుగుతున్నాయి. ద్విచక్ర వాహన చోదకులు తరుచు



మూల మాలుపుల వద్ద ప్రమా దాలు చోటు చేసుకుంటున్నప్పటికీ, సంబంధిత శాఖ అధికారులు సూచిక బోర్డులు నెలకోల్పడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వాహన చోదకులు వాపోతున్నారు.

ఈ రోడ్డుపై ప్రతి రోజూ రద్దీ...

ఈ రోడ్డు గుండా ప్రతి రోజు ఝరాసంగం, రాయికోడ్ మండలాలకు చెందిన ప్ర జ లు వివిధ పనుల నిమిత్తం జహీరాబాద్ పట్టణంకు వెళ్ళుతుంటారు. అంతే కా కుం డా ఝరాసంగంలో శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దర్శనం కోసం కర్ణాటక, మహా రాష్ట్ర భక్తులు ఈ రోడ్డు వెంటే ప్రయాణిస్తారు. కానీ సంబంధిత అధికారులు మూల మలుపుల వద్ద సూచీక బోర్డు లు, పిచ్చిమొక్కలు తొలగించకపోవడంతో ప్రమాదా లు సంభవిస్తున్నాయి. దీంతో ప్రమాదానికి గురైన వారు ఆస్పత్రి పాలవుతున్నారు.

## ప్రమాణ స్వీకారానికి ఫహీమ్ కురేషీని ఆహ్వానించిన ఓంప్రకాష్ రెడ్డి

**రంగారెడ్డి^ /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 15/ అక్షరం న్యూస్ :**



గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఓం ప్రకాష్ రెడ్డి ఎన్నిక కావడంతో పదవీ బాధ్యత ప్రమాణ స్వీకారానికి తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ ఫహీమ్ కురేషిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఫహీమ్ కురేషి సానుకూలంగా స్పందించినట్లు ఓం ప్రకాష్ రెడ్డి తెలిపారు.

# మండల కేంద్రంలో సంక్రాంతి ఆనందోత్సవాలు

**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 15 / అక్షరం న్యూస్ : -**
ఝరాసంగం మండల కేంద్రమైన గ్రామంలో మహిళలు ఆనందోత్సవాలతో 3 రోజులపాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి. ధనుర్మాసంలో వస్తుందని అన్ని పండుగలు తిథి ఆధారంగా జరుపుకునే, సంక్రాంతి మాత్రం సూర్యగమనం ఆధారంగా జరుపుకుంటారు. సంక్రాంతి సూర్యుడు దక్షిణాయనం పూర్తి చేసుకొని ఉత్తరాయణంలోకి ప్రవేశించేటప్పుడు పండుగను జరుపుకుంనరు. మకర రాశిలోకి ప్రవేశించటం జరుగుతుంది. సంక్రాంతి ఉత్సవాలను నెలరోజులపాటు జరుపుకునారు. దక్షిణ భారతదేశంలోని తెలంగాణ ఈ పండుగను చాలా ఉత్సవంగా జరుపుకుంటారు. ఈ పండుగ 3 రోజులను భోగి, మకర సంక్రాంతి, కనుమ పేర్లతో పిలుస్తారు.
సంక్రాంతి పండుగ మూడు రోజులు

1. మొదటి రోజు ( భోగి ) : భోగి అనే పదం భుజ్ అనే సంస్కృత పదం నుండి వచ్చింది. ఆ రోజున తెల్లవారు జామున భోగి మంటలు వేస్తారు. శీతాకాలంలో పేరుకున్న చెత్తను అగ్నిలో కాల్చేవేయటమే భోగి. ఇలా చేయటం వల్ల దురదృష్టాలు తొలగిపోతాయని నమ్మకం. సంక్రాంతిలో నెల రోజుల నుండి చేసిన గొబ్బెమ్మలను పిడకలు చేసి భోగి మంటలలో వేస్తారు. రంగు రంగుల ముగ్గులు వేయటం, పాలు పొంగించడం చేస్తారు. సాయంత్రం బొమ్మల కొలువులు పెడతారు. చిన్న పిల్లలకు రేగుపండ్లు, పూలను తలపై పోస్తారు. ఇలా చేయటాన్ని భోగిపండ్లు పోయటం అని అంటారు.

ఇది రైతులకు పంటలు చేతికి వచ్చే సమయం కాబట్టి తమను భోగ భాగ్యాలతో ఎప్పటికీ ఇలాగే ఉంచమని కోరుకుంటూ ధాన్యం, పాలు కలిపి వండిన నైవేద్యంతో ఇంద్రుణ్ణి, విష్ణువుని పూజిస్తారు.

2. రెండవ రోజు ( మకర సంక్రాంతి ) : క్రాంతి అనే పదానికి సంస్కృతంలో ముందుకు జరగటం అని అర్థం. సూర్యుడు మకర రాశిలోకి కదలటం వల్ల మకర సంక్రాంతి అని పిలుస్తారు.

అయ్యప్ప దీక్ష చేసేవారు 40 రోజుల తరువాత అయ్యప్పను, మకర జ్యోతిని కూడా ఈ రోజే దర్శించుకుంటారు.



‘ ఆడవారు ముగ్గులు వేయటం, ముగ్గుల పోటీలు జరుపుకోవటం చేస్తారు.
‘ ఈ పండుగరోజు ధాన్యం, వస్త్రాలు, నువ్వులు, దుంపలు, చెరుకు దానం చేస్తారు.
‘ స్త్రీలు పసుపు, కుంకుమ, నువ్వుల వంటలు, వస్త్రాలు, వెన్న ఇతరులకు ఇవ్వటం ద్వారా సకల సంపదలు పొందుతారని వారి నమ్మకం.

3. మూడవ రోజు ( కనుమ ) : ఇది సంక్రాంతి చివరి రోజు, నెల రోజుల సంక్రాంతి ఉత్సవాలు ఈ రోజుతో ముగుస్తాయి. ఈ రోజున పశువులను లక్ష్మి స్వరూపాలుగా భావించి, అందంగా అలంకరించి పూజిస్తారు. ఇలా చేయటం వాళ్ళ ఇంట్లో సంపదలు వృద్ధి చెందుతాయని నమ్మకం. ఎద్దుల పందాలు, కోడి పందాలు కూడా ఈ రోజున నిర్వహిస్తారు. సంక్రాంతిని సాగనంపడానికి ఈ రోజున రథం ముగ్గులు కూడా వేస్తారు. ఈ రోజుతో సంక్రాంతి ముగుస్తుంది.

# రెవరెండ్ జిబి గార్డెన్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా అల్లిపూర్ జట్టు

**సంగారెడ్డి / జహీరాబాద్ / జనవరి 15 /అక్షరం న్యూస్**
జహీరాబాద్‌లోని రెవరెండ్ జిబి గార్డెన్ డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్‌లో అల్లిపూర్ జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో అల్లిపూర్ జట్టు జహీరాబాద్ టౌన్ జట్టును ఓడించి విజయం సాధించింది.అల్లిపూర్ జట్టు టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసింది. 8 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 68 పరుగులు చేసింది.జహీరాబాద్ టౌన్ జట్టు ఈ లక్ష్యాన్ని ఛేదించే ప్రయత్నంలో 8 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 16 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.
అల్లిపూర్ జట్టు విజయం సాధించి ?55,555 నగదు బహుమతితో పాటు విజేత కప్‌ను సివిల్ జడ్జి శ్రీ సూరి కృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో అల్లిపూర్ జట్టు ఆటగాడు హ్యాపీ పౌల్ తన అద్భుతమైన బ్యాటింగ్ మరియు బౌలింగ్ ప్రదర్శనతో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును పొందాడు. అతనికి ?3,333 నగదు మరియు టోపీని అందజేశారు. జహీరాబాద్ టౌన్ జట్టు రన్నర్-అప్ గా నిలిచి ?33,333 నగదు బహుమతితో రన్నర్ ట్రోఫీని అందజేశారు. నిర్వాహకులు ఇజ్రాయిల్ బాబి మాట్లాడుతూఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు ప్రతి సంవత్సరం ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తామని ప్రకటించారు.వారు ఈ టోర్నమెంట్ యొక్క విజయవంతమైన నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.సహకరించిన ప్రతి ఒక్కరికి మనఃపూర్వక కృతజ్ఞతలు. ఈ టోర్నమెంట్ అనేక మంది యువకులను ప్రోత్సహించి, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఎంతగానో సహాయపడింది.రాబోయే సంవత్సరాలలో కూడా దీనిని కొనసాగిస్తాం అని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదడిస్ట్ సెంటర్ చర్చ్ ఫాస్టరేట్ కమిటీ సభ్యులు మెదడిస్ట్ సెంటర్ చర్చ్ ఫాస్టరేట్ కమిటీ సభ్యులు వినయ్ కుమార్, రతన్ రాజ్





వినయ్ కుమార్, రాంచందర్ అమృత్, ప్రవీణ్ కుమార్, ఆనందంపాస్టర్, అశోక్, దేవదాస్, మోసెస్, నిరంజన్, ఏఈ ప్రవీణ్ కుమార్,వార్డన్ సామెల్,వరాలు టీచర్, ఆనంద్ టీచర్, ఇమ్మానియేల్ టీచర్,మాచునూర్ రవీందర్, పాస్టర్ సామెల్,పాస్టర్ జాన్సన్,క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఇజ్రాయెల్ బాబీ, జోనా నరేష్,ప్రవీణ్ జోన్స్,నాతాన్, నవీన్ చింటూ, బాబీ, స్వరాజ్, కరుణ్ అల్లీపూర్, నిరంజన్, కే.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ యువ నాయకులు అభిలాష్ రెడ్డి

**సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / జనవరి 15 /అక్షరం న్యూస్**
ఝరాసంగం మండల మేధపల్లీ గ్రామం లో యువకులతో కలిసి యువ నాయకుడు అభిలాష్ రెడ్డి గాలిపటాలు ఎగరవేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బొబ్బిలిగామ శివమణి పటేల్ ,మధుసూదన్ రెడ్డి , రవీందర్ సింగ్ ఠాకూర్,బంటు రాజు, మాజర్ అహ్మద్, బాగప్పా.శేఖర్,నీలకంఠం, ఖైరుద్దీన్,ముజీబ్,నరసింహ, మహేష్, నాగరాజ్, నిఖిల్, గణేష్, చింటు, దిగంబర్ రెడ్డి, సందీప్ రెడ్డి,నరసింహ రెడ్డి ,తనుష్ రెడ్డి,అవెజ్ తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ కార్డుల సర్వే, ఇండ్లకు సర్వేకు ప్రజలు సహకరించాలి

### మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 15/ అక్షరం న్యూస్ :**
మణికొండ మున్సిపాలిటీ పరిధిలో రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజలు సహకరించాలని మణికొండ మున్సిపాలిటీ చైర్మెన్ కస్తూరి నరేందర్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు మణికొండ మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ కస్తూరి నరేందర్ అధ్యక్షతన కమీషనర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో రేషన్ కార్డు సర్వే, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై వార్డుల వారీగా అధికారులు ఎంపిక ప్రక్రియపై విధి విధానాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల సర్వేను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అర్హులైన వారికి ఇండ్లు, రేషన్ కార్డులు అందేలా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో సంక్రాంతి వేడుకల్లో గాలిపటాలు ఎగురవేసిన బక్కనిసాయి, బ్యాగరి విక్రమ్‌లు

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 15/ అక్షరం న్యూస్ :**
సంక్రాంతి ఉత్సవాలలో గాలిపటాలను ఎగురవేయడం ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తుందని బీఆర్ ఎస్ పార్టీ బక్కని సాయి, బ్యాగరి విక్రమ్‌లు అన్నారు. వట్టినాగులపల్లికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ బక్కని సాయి, బ్యాగరి విక్రమ్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా యూత్ సభ్యులతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు బి.శీను, రాకేష్, గణేష్, విజయ్, దేవకుమార్, అరుణ్ చేతన్ తదితరులు పాల్గొన్నారు.



## కురుమ సంఘం అభివృద్ధికి చొరవ చూపుతాం

### కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో రాష్ట్ర కురుమ సంఘం నాయకుడు బండ సూరి






**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 15/ అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కురుమల అభివృద్ధికి చొరవ చూపుతామని రాష్ట్ర కురుమ సంఘం నాయకుడు బండ సూరి అన్నారు. బుధవారం కార్పొరేషన్ సంఘం క్యాలెండర్ ను సంధ్యానగర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండ్లగూడ కార్పొరేషన్ కురుమ సంఘం అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వెల్లడించారు. సంఘం ఆధ్వర్యంలో సంఘసేవ, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్పొరేషన్ సంఘ అధ్యక్షుడు తాండ్ర రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కె లక్ష్మణులు మాట్లాడుతూ.. కురుమలందరూ సమిష్టి కృషితో క్యాలెండర్ ను రూపొందించి ఆవిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్ను ప్రతి కుల సోదరునికి అందజేస్తామన్నారు. ప్రతి కులస్తుడు తమ ఇంట్లో తప్పనిసరిగా క్యాలెండర్ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హార మైసమ్మ దేవాలయ నిర్మాణ దాత అయిన బండ సూరిని కులస్తులు అంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, కుల సోదరులు పాల్గొన్నారు.

## జంట హత్యల కేసులో పురోగతి

### మృతులు బిందు, అంకిత్ సాకేత్‌లు గా గుర్తింపు

### అక్రమ సంబంధం కారణంగా ఇద్దరు బలి





**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 15/ అక్షరం న్యూస్ :**
పుప్పాలగూడలో జంట హత్యలు కలకలం రేపిన నేపథ్యంలో కేసులో కొంత పురోగతిని పోలీసులు సాధించారు. గాలిపటాలు ఎగురవేసే క్రమంలో జంట మృతదేహాలను స్థానిక యువకులు గుర్తించడంతో విషయాన్ని నార్సింగి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు విచారణను ప్రారంభించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బిందు(25), సోనూ దివాకర్ లు భార్యభర్తలు. వీరికి ముగ్గురు సంతానం. కాగా వీరు బతుకుదెరువు కోసం నగరంలోని వనస్థలిపురం పోలీసుస్టేషన్ పరిధిలో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన అంకిత్ సాకేత్ ( 25 ) నానక్ రామ్ గూడకు బతుకుదెరువు కోసం నగరానికి వచ్చాడు. కాగా బిందు భర్త ఉండగానే అంకిత్ సాకేత్, మరో గుర్తు తెలియని వ్యక్తితో అక్రమ సంబంధాన్ని కలిగి ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఘటన స్థలంలో దొరికిన మృతదేహాలు బిందు, అంకిత్ సాకేత్ లవిగా పోలీసులు భావిస్తున్నారు. అయితే హత్యకు గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. హత్యను బిందు అక్రమ సంబంధం పెట్టుకున్న మరో గుర్తు తెలియని వ్యక్తి చేసి ఉంటాడా లేక మరెవరైనా చేసి ఉంటారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అయితే మరో వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 15/ అక్షరం న్యూస్ :**
భద్రాచలం ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ కుమార్ ని ఈరోజు భద్రాచల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఏఎస్పీ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు.
భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, భద్రాచల పట్టణ హోటల్లో అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి, పట్టణ ప్రముఖులు ధనకొండ ప్రసన్న,గుండ అశోక్,పునీత్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా గూడెం లో క్రికెట్ టోర్నమెంట్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -15(అక్షరం న్యూస్ )**
సంక్రాంతి పండుగ సందర్భంగా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో ఐకెపి సెంటర్ స్థలం లో చిట్నేని రాజ్యలక్ష్మి - అంజన్ రావు ఆధ్వర్యంలో గ్రామ యువతకి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు . ఈ పోటీలో ఆరు జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్లో ఫస్ట్ విన్నర్ జీసీసీ టీం రన్నర్ గా కింగ్ వారియర్స్ టీం గెలుపొందారు . చిట్నేని రాజ్యలక్ష్మి - అంజన్ రావు లు విన్నర్ టీం కి రు 3016 వేల పదహారు రన్నర్ టీం కి రు 2016 రూ" ల నగదును మెమొంటో లని మెడల్స్ ని క్రీడాకారులకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్ల బాలరెడ్డి , మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బోప్ప దేవయ్య, మండల పెద్దలు ఏనుగు విజయ రామారావు, కలకొండ కిషన్ రావు, ఎల్లం, వేణు, డా"పర్శరాములు, ఎల్లా గౌడ్, డా"శ్రీధర్,శ్రీనివాస్,వెంకట్ రమణ, గిరి, డా"రుద్రమణి,డా"రత్నాకర్,బాలయ్య, చేతుల మీదుగా అందచేశారు ఈ సందర్భంగా అంజన్ రావు మాట్లడుతూ ఇంక ముందు మండల స్థాయి కానీ జిల్లా స్థాయి కి వెళ్ళడానికి యువత ముందుకు వస్తే తన వంతు గా కృషి చేస్తా అని అలాగే మరిన్ని టోర్నమెంట్ కూడా నిర్వహిస్తామని అన్నారు గూడెం గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో యువత గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -15(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండలం బంధన్ కల్ గ్రామములో గత సంవత్సరం(నోటిఫికేషన్) లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఎలగందుల తిరుపతి(టీచర్), దుబ్బాక శివాజీ(పీసీ ఫైర్) లను గ్రామ అక్షర యూత్ ఆధ్వర్యంలో శాలువ లతో సన్మానించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు
గ్రామానికి చెందిన యువకులు ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు.అనంతరం ఉద్యోగం సాధించిన యువకులు మాలడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే యువత ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లాలని . ఒకటి, రెండు ప్రయత్నాలను నిరాశ చెందవద్దని సూచించారు కాస్త ఆలస్యమైనా పట్టుదలతో చదవితే ప్రభుత్వ ఉద్యోగం సాధించవచ్చని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం లో అక్షర యూత్ సభ్యులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన చొప్పదండి పట్టణ బీజేపీ నేతలు

**చొప్పదండి /కరీంనగర్,జనవరి 15 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైనందున,సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కేంద్ర హోం సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ని కరీంనగర్ ఎంపీ ఆఫీసు లో మంగళవారం చొప్పదండి బీజేపీ పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ శాలువాతో సన్మానించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా చొప్పదండి పట్టణం లో బీజేపీ పార్టీ ని బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిట్ట కుమార్, చల్ల అనూష్, అనుమండ్ల కోటేష్ లు తదితరులు పాల్గొన్నారు.



## 20 నిముషాలలో మహిళ ఆచూకి తెలుసుకున్న పోలీసులు

**చొప్పదండి కరీంనగర్ జనవరి 15 (అక్షరం న్యూస్)**
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి లాలమ్మ , (60 సంవత్సరాలు )కుటుంబ కలహాల కారణంగా ఇంట్లో నుండి వెళ్ళిపోయింది. ఇట్టి విషయం పై లాల్లమ్మ అక్క కొడుకు అయినట్టు వంటి ఉప్పుల శ్రీనివాస్ జనవరి 14 వ తేదీ మంగళవారం రోజు రోజు మధ్యానం 3:50 నిమిషాలకు చొప్పదండి పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేయగా చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష ఆదేశానుసారం సిబ్బంది మహిళను వెతకడానికి బృందాలుగా ఏర్పాటయి సాంకేతికతను ఉపయోగించి 20 నిమిషాలలో తాళ్లపల్లి లాలమ్మ ఆచూకీ దొరకబట్టి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆచూకీ కోసం తిరిగిన పోలీసు కానిస్టేబుళ్లు రాజు నాయక్, ఖలీఫా,టెక్నికల్ టీం ప్రదీప్ లను ఎస్సై అభినందించారు.



# ఐ ఎఫ్ టి యు విలీన సభను జయప్రదం చేయాలని పోస్టర్స్ ఆవిష్కరణ

### .. ఈనెల 18న కొత్తగూడెంలో మరో రెండు ఐఎఫ్టియుల విలీనం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**





విప్లవ కార్మిక సంఘాల ఐక్యం సమరశీల పోరాటాలకు ఊతం కానుందని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చిలుక శంకర్ అన్నారు.కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఐ ఎఫ్ టీ యు విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం ఎన్టీపీసీ టౌన్ లో ఆటోనగర్ లోని ఐఎఫ్టీయు కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చిలుక శంకర్ ఐఎఫ్టీయు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న తీవ్ర సవాళ్లు కార్మిక వర్గాన్ని తమ మౌలిక సమస్యలపై సమరశీల పోరాటాలని నీరు కారుస్తూ సంస్కరణ వాదం,ఆర్థికవాద%శీ% పోరాటాలకే పరిమితం చేసిందని అందుకు ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే దేశం లోని ఐ ఎఫ్ టీ యు లు విలీనం అవుతున్నాయని బలమైన విప్లవ కార్మిక సంఘంగా నిర్మించబోతున్నామని వారన్నారు.

దేశంలో ఫాసిజం ప్రమాదం పెరుగుతుంది ఆర్ఎస్ఎస్ మార్గ నిర్దేశంలో దళారి వర్గం కేంద్రమైన బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని మొత్తం 44 లేబర్ కోడ్ లను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులు గా చేసి కార్మిక హక్కులను కాల రాస్తుందని లినాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయడానికి పోరాటాన్ని ఇంగ్లాండ్‌లో 200 ఏండ్ల క్రితం కార్మికుల దుర్భర పని పరిస్థితుల గూర్చి ఆ కాలపు ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ల నివేదికలు వెల్లడిస్తాయి. స్పృహ కోల్పోయే వరకు కార్మికులు పని చేస్తున్న దుర్భర జీవితాలు కళ్ళ ముందు కదలాడతాయి. యంత్రాలపై చనిపోయిన కార్మిక శవాలను బయటకు పంపించి ఉత్పత్తి ఆగకుండా వెంటనే నిరుద్యోగ సైన్యం నుండి ఆ ఖాళీలను భర్తీ చేసేవారు. ఆ కాలంలో కూడా ఆదివారం విశ్రాంతి దినంగా అంగీకరించాల్సి వచ్చింది. కార్మిక వర్గ ఉద్యమాలతో క్రమంగా ఫలితాలు వచ్చాయి. రోజుకు 18 గంటల పనిని 16 గంటలుగా, తర్వాత 10 గంటలుగా చివరకు 8 గంటల పనిదినంగా నాటి కార్మికవర్గం సాధించింది. 8 గంటల పని, 8 గంటల నిద్ర, 8 గంటల కుటుంబ కోసం మేడే పోరాటం తలెత్తింది. కార్మికవర్గ ఉద్యమం నెత్తుర్లు చిందించి పై నినాదాన్ని సాకారం చేసింది.

నేడు ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గ ఉద్యమాలు బలహీనపడటం వలన, 8 గంటల పనిదినం హక్కుపై కార్పొరేట్ దాడి జరుగుతున్నది. ఎలాన్ మస్క్, జాక్ మా లాంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన కార్పొరేట్ అధిపతుల నుండి కూడా ఈ తరహా దాడులు ప్రారంభమైనవి.తమ విశ్రుంఖల లాభాల (సూపర్ ప్రాఫిట్స్) కోసం హద్దులేని ధనదాహంతో ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి అక్టోబర్ 2023లో యువత వారానికి 70 గంటలు పని చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులపై దుర్మార్గ దాడికి అనుగుణంగా ఆయన మాట్లాడాడు. అంత ర్జాతీ య కార్మిక ఉద్యమాల స్ఫూర్తితో, భారత కార్మికవర్గం సాగించిన పోరాటాలు దేశంలో 8 గంటల పని దినాన్ని అమలులోకి తెచ్చాయి. కరోనా లాక్‌డౌన్‌ల ముసుగులో పార్లమెంటు ద్వారా ప్రవేశపెట్టబడిన 4 కార్మిక కోడ్‌ల రూపంలో అనేక రాష్ట్రాల్లో ఎక్కువ పని గంటలు ప్రకటించారు. కొన్ని రంగాల కార్మికులు పని గంటల్ని పెంచే ప్రయత్నాల్ని తిప్పికొట్టారు.నేటి వరకు కార్మిక వర్గం యొక్క ప్రతిఘటన 4 కోడ్‌లు ఆచరణ రూపంలోకి మారకుండా నిరోధించింది. ఇప్పుడు, కార్మికులను ఎటువంటి ఆటంకం లేకుండా కార్పొరేట్ (ప్రధానంగా విదేశీ) దోపిడీకి తీవ్రతకు వీలుగా కేంద్ర ప్రభుత్వం, నాలుగు లేబర్ కోడ్స్ తెస్తోంది. వాటి అమలు కోసం ఒత్తిడి తెస్తోంది. ఇదిలావుంటే లార్సెన్ %ఉ% ట్యూబ్రో ఛైర్మన్ వారానికి 90 గంటల పని డిమాండ్ చేశాడు. ఇక వారానికొక సెలవు కూడా అక్కర్లేదు. ఆదివారంతో సహా రోజుకి 13 గంటల చొప్పున పని చేయాన్నమాట. శెలవు తీసుకుంటే 6 రోజులు 15 గంటల చొప్పున పని చేయాలి. దేశాభివృద్ధి కోసం చేయగలిగినంత కాలం యువత పని చేయాలట. తద్వారానే చైనాతో సమానంగా అభివృద్ధి సాధిస్తారట. ఇలా బూటకపు జాతీయ భావాలతో శ్రమశక్తి మీద దాడికి దిగుతున్నారు. ఈ కార్పొరేట్ గజ దొంగలు చివరికి కార్మిక, ఉద్యోగ వర్గాల కుటుంబాల పై కూడా అనాగరిక, అనైతిక దాడికి దిగుతున్నారు. 8 గంటల పని తర్వాత ఇంటిలో నీ భార్యను తదేక దృష్టితో ఎంతసేపు చూస్తూ ఉండగలవని ఎగతాళి చేయడానికి సైతం బరితెగించారు. పితృస్వామ్య దృష్టితో అసభ్యకర భాషతో హేళనగా మాట్లాడాడు. ప్రతి రంగంలోనూ మహిళలు కూడా కార్మికులుగా ఉన్న దేశంలో, ప్రపంచ ధనవంతులకు సూపర్ లాభాలను అందించడమే ఉద్యోగవర్గాల ధ్యేయంగా ఉండాలనేది కార్పొరేట్ల కుహనా అభివృద్ధివాదం. తమ కార్పొరేట్ల సేవలో మునిగి ఉండడం తప్ప ఉద్యోగులకు మరే ఇతర ఆసక్తి ఉండరాదనేది వారి లక్ష్యంగా మారింది. ఇది కార్మికవర్గానికి గల కుటుంబ హక్కును అపహాస్యం చేయడమే. %ాఉ% వంటి కంపెనీల ఛైర్మన్లు ??తమ కార్మికుల వేతనం కంటే దాదాపు 500 రెట్లు ఎక్కువ పొందుతున్నారు.ఆధునిక శాస్త్రాలు, వైద్య శాస్త్రం ఉద్యోగుల అధిక పని వల్ల కలుగు శారీరిక, మానసిక నష్టాల గూర్చి హెచ్చరిస్తున్నాయి. యుక్తవయస్సులో ఉన్న యువ నైపుణ్యం కలిగిన మహిళా ఉద్యోగి, భారత దేశంలోని ఐటీ రంగంలో అధిక పనితో అక్టోబర్ లో మరణించింది. కార్మిక, ఉద్యోగుల్ని కార్పొరేట్లు మనుషులుగా కాకుండా యంత్రాలుగానే భావిస్తున్నారు.ఎల్ అండ్ టి చైర్మన్ ప్రకటనకు ప్రపంచ కార్పొరేట్లు మద్దతు ఇచ్చారు. వారు ఒకే జాతికి చెందినవారు. అంతకుముందు వారానికి 70 పని గంటలనే ఆలోచనను సమర్థించుకోవడానికి, జర్మనీ, జపాన్ వంటి దేశాలలో పొడిగించిన పని గంటల వల్ల వారి ఆర్థిక వ్యవస్థలు ఎలా అభివృద్ధి చెందాయో ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి తప్పుడు వాదన చేశారు. వాస్తవానికి అట్టి దేశాలలో ఏండ్ల తరబడి పని గంటల్లో తగ్గుదల ఉంది. జర్మనీలో వారానికి 28 పని గంటలు వుంది. 1961 లో జపాన్ లో వారానికి 44 గంటల పని అమలులో ఉండేది, అది 2017లో 35 గంటలకు తగ్గింది. పని గంటలు పెంచితే పోటీతత్వం సాకారం అవుతుందని చెప్పడం అర్థంలేనిది. నిజానికి వెనుకబడ్డ లేదా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థలలో పని గంటలు తక్కువగా ఉంటాయి.మన దేశంలో, నిర్మాణ ప్రదేశాలలో కాంట్రాక్టు లేదా అవుట్‌సోర్సింగ్‌పై పనిచేసే యువకులు, మెట్రో రైలు వంతెనలు, ట్రాక్‌లు వేయడం, కొన్ని తయారీ మరియు సేవా రంగాలలో పనిచేసే వారు పది నుండి పన్నెండు గంటలు ఇంకా పైగానే తక్కువ వేతనాలతో పని చేస్తున్నారు. చట్టబద్ధ పని గంటలు ఎనిమిది వున్నా అమలు కావడం లేదు.

ఎనిమిది గంటల పని దినాన్ని చట్టబద్ధం చేయడం వెనుక ప్రపంచ కార్మికుల త్యాగాలతో కూడిన పెద్ద చరిత్ర ఉంది. కన్వెన్షన్ నంబర్ 1లో సగటు పని దినం 8 గంటలు ఉండాలని స్పష్టంగా పేర్కొంది. ఐతే కార్పొరేట్ అనువైన వాటి కోసం ఒత్తిడి తెస్తోంది. కేంద్ర ప్రభుత్వం 4 కార్మిక కోడ్‌లను అమలులోకి తెచ్చి పని గంటలు పెంచి కార్పొరేట్లకు ధనదాహం తీర్చేందుకు ఉద్యోగ, కార్మిక వర్గాలపై ఒత్తిడి తెస్తున్నది. కార్మికుల హక్కులు, 8 గంటల పనిదినాలను బాహాటంగా ఉల్లంఘించే 4 లేబర్ కోడ్ల అమలు కోసం మోడీ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. భారతదేశంలోని అనేక వర్గాల కార్మికులకు 12 గంటల పని దినం అనేది ఒక వాస్తవంగా ఉంది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేసిన కార్మిక చట్టాలను అవే అమలు చేయడం లేదు. 2025 మార్చి నుండి లేబర్ కోడ్లను అమలు చేయాలని వివిధ రాష్ట్ర సర్కార్ల పై కేంద్రం వత్తిడి తెస్తోంది.పెరుగుతున్న పనిగంటల సిద్ధాంతం కార్మికుల ముందస్తు మరణానికి దారితీస్తుంది. దేశం కోసం అనడమంటే కార్పొరేట్ల కోసం త్యాగం అని అర్థం. ఎల అండ్ టి చైర్మన్ ప్రకటనకు వ్యతిరేకంగా కార్మికమంత్రి మౌనం వహించడం సిగ్గుచేటు. ఇది పరోక్షంగా సమ్మతి తెలపడమే. నిత్యం పని గంటలు పెంచడం, విరామం లేకుండా పని చేయడం వల్ల కార్మికుల జీవితాల్ని మృత్యువు వైపు నెట్టడమే. కావునాడు% ఛైర్మన్ ప్రకటనను తీవ్రంగా ఖండిద్దాం.భారత కార్మిక మంత్రి ఈ కార్మిక వ్యతిరేక ప్రకటనను తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేస్తున్నాము.నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు కోసం, కార్మిక చట్టాల అమలు కోసం కార్మికవర్గం పోరాటాన్ని తీవ్రతరం చేయాలని ఇఫ్టూ జాతీయ కమిటీ పిలుపునిస్తోంది.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయడానికి, కార్మిక చట్టాలను అమలు చేయడానికి సమైక్య సమరశీల పోరాటాన్ని నిర్మాణం చేద్దాం. దానిని బలోపేతం చేయడానికి అన్ని స్థాయిలలోని అన్ని ట్రేడ్ యూనియన్లు కలసి రావాలని కోరుతున్నది.

మనదేశంలో నిరుద్యోగం తీవ్ర సమస్యగా వుంది. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారులు కూడా ఉద్యోగ సృష్టి అవసరాన్ని నొక్కి చెప్పారు. నిజానికి విరామం లేని పని గంటలు నిరుద్యోగాన్ని పెంచుతాయి. ఇలాంటి దుష్టవిధానంతో నిజమైన దేశ ప్రజల వృద్ధి సాధ్యం కాదు. ఇది గ్రహించాలని ప్రజల్ని కోరుతున్నాం. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, ముఖ్యంగా ఎన్ డి ఎ యేతర ప్రభుత్వాలు, 4 కార్మిక కోడ్లను రద్దు చేయాలనీ, కార్మిక వ్యతిరేక కార్పొరేట్ కోడ్‌ల కోసం వారు చేసిన నిబంధనలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర అసెంబ్లీలలో తీర్మానాల్ని ఆమోదించాలని కార్మికవర్గం డిమాండ్ చేయాలని అందులో భాగంగానే ఈరోజు యూనియన్ల రద్దు కై కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని వారు అన్నారు.ఒక గుర్తింపు సంఘమే యూనియన్ గా ఈ ప్రభుత్వాలు గుర్తించే విధంగా చట్టాలను తయారు చేస్తున్నారని వారన్నారు. మరొకవైపు ప్రశ్నించే సంఘాలను, హక్కులకై కలబడే నాయకులను నిర్బంధిస్తుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మిక వర్గం బలోపేతం కావలసిన అవసరం ఉందని అందులో భాగంగానే ఈ దేశంలో విప్లవ కార్మిక సంఘాలు ఐక్యమవుతున్నాయి.ఈ సందర్భంగా కొత్తగూడెంలో 18 న జరిగే భారీ ర్యాలీ సభను జయప్రదం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో నాయకులు బి బుచ్చన్న, ఆర్ రాయమల్లు, పి స్వామి, నాగభూషణం, గుండు రాజన్న, వెంకటస్వామి, సుధాకర్ సతీష్, రవి లతో పాటు తదితరులుపాల్గొన్నారు.

## కైట్ ఫెస్టివల్ లో ఆకర్షణగా మోడీ గాలిపటం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

47 డివిజన్ లో బిజెపి నాయకులు జక్కని బాలకిషన్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ మంగళ వారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం బిజెపి పార్టీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. గాలిపటం ఎగురవేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ కనిపించని దారం గాలి పటాన్ని కంట్రోల్ చేస్తుంది అలాగే మన టాలెంట్ నీ చిన్నది గా బావించకూడ మన లక్ష్య సాధన చేదించడంలో చూపిస్తే తప్పకుండా సక్సెస్ అవుతారు అందరూ అంటూ తెలియజేశారు. అలాగే ఈ సందర్భంగా మోడీ ప్రవేశపెట్టిన కిసాన్ యోజన రూ,,6000 నుండి రూ,, 10000 చేసినందుకు రైతులకి శుభాకాంక్షలు , మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెనుకుంట్ల నరేందర్ , బూడిద హర్ష రాజ్యలక్ష్మి, స్వాతి, మౌనిక , హేమ, సాయి కృష్ణ , వంశీ, శివా, మణి, ప్రదీప్, సందీప్, రాము , సంపత్ , కుమార్ , నవీన్ , అన్వేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు

### గంగారం కొత్త గూడ మండలాల (పజలకు శుభవార్త




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి 15(అక్షరం న్యూస్)**

ఉమ్మడి మండలాల్లో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు గూడూరు సిఐ బాబురావు గారి ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నిష్ణాతులైన వైద్యులచే ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు చికిత్స మరియు మందుల పంపిణీ చేయాలనే ఉద్దేశంతో గంగారం మరియు కొత్తగూడ పోలీస్ వారు తేదీ ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు గంగారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల నందు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. నిరుపేద ప్రజలు ఆర్థిక స్తోమత లేక పట్టణాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోలేని పరిస్థితుల్లో జబ్బుపడి ప్రాణాపాయస్థితికి చేరుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితి రాకూడదన్న ఉద్దేశంతో సామాజిక దృక్కోణంలో ఆలోచన చేసిన మన జిల్లా ఎస్పీ గారు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ యొక్క హెల్త్ క్యాంప్ లో అన్ని రకాల వ్యాధులకు సంబంధించి సీనియర్ ఎక్స్పర్ట్ డాక్టర్ల బృందం రాబోతుంది. డాక్టర్లు చేసిన వైద్య పరీక్షల్లో ఎవరికైనా మెరుగైన చికిత్స అవసరమని భావిస్తే వారికి ఈ యొక్క ఓ.పి స్లిప్ తో సదరు హాస్పిటల్ లో ఉచిత వైద్యం అందించబడుతుంది. కావున రెండు మండలాల ప్రజలు ఈ యొక్క మెగా ఉచిత వైద్య శిబిరం యొక్క సేవలను వినియోగించుకోవాల్సిందిగా కోరనైనది. అలాగే మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేయడం జరిగింది. మీయొక్క గ్రామాల నుండి వైద్య శిబిరానికి చేరుకోవడానికి ఉచిత ప్రయాణం కల్పించేందుకు వాహనాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన జిల్లా ఎస్పీ గారు రాబోతున్నారు. కావున ప్రజలంతా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈకార్యక్రమంలో ఎస్సై లు రవికుమార్ కుశ కుమార్ పోలీసు స్టేషన్ ల సిబ్బంది పాల్గొన్నారు

## ఎల్ ఆర్ ఎస్ కోసం మున్సిపల్ ఆఫీసులో సంప్రదించండి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ( ఎల్ ఆర్ ఎస్ ) ధరఖాస్తుల పరిష్కారానికి మార్చి 31 , 2025 ఆఖరి గడువుగా నిర్ణయించిన నేపథ్యంలో గతంలో ధరఖాస్తు చేసుకున్న వారు వెంటనే నగర పాలక సంస్థ కార్యాలయం లోని పట్టణ ప్రణాళికా విభాగంలో సంప్రదించాలని కమీషనర్ (ఎఫ్ ఎ సి) , పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)అరుణ శ్రీ ఒక ప్రకటనలో కోరారు. గడువు తేదీ ముగిసే లోపు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి అవసరమైన డాక్యుమెంట్ లు సమర్పిస్తే స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్ననాటి విలువపై 14 శాతం మొత్తాన్ని రుసుం గా చెల్లిస్తే సరిపోతుందని అదే గడువు తేదీ దాటిన పక్షంలో అప్పటి తాజా మార్కెట్ విలువ ప్రకారం ఎక్కువ రుసుం చెల్లించాల్సి వస్తుందని తెలిపారు..ఈ పథకానికి ధరఖాస్తు చేసుకున్నవారు వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


# ఘనంగా సంక్రాంతి వేడుకలు

### సాంస్కృతిక కార్యక్రమాలు కైట్ ఫెస్టివల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**జ్యోతి నగర ఎన్టిపిసి జనవరి 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పాలకుర్తి మండలం కుక్కలగుడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు వారి సతీమణి మనాలి ఠాకూర్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూలి లిముందుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఈ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులకు , గ్రామ ప్రజలకు, రామగుండం నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. లిఎద్దుల బండి ర్యాలీ ,ముగ్గుల పోటీ, పతంగిల ఆటలు,గంగిరెద్దుల ఆటపాటలు, కోడి పుంజుల ఆటల, కార్యక్రమాలు నిర్వహించినన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానం పలికిన మా కాంగ్రెస్ పార్టీ నాయకులకు శుభాకాంక్షలు, ధన్యవాదాలు. ?? లిదేశానికి అన్నం పెట్టే రైతు అన్నలు, ముడు పంటల సాగు చేసేందుకు అనువుగా మీరు కోరుకుంటున్న, నేను పాద యాత్ర చేసిన కళ ఈ సంక్రాంతి కానుకగా సాకారం కాబోతోంది సుమారుగా 15000 ల ఆయకట్టు సాగుగు అతి త్వరలో నీరు అందించడానికి సిద్ధగా బండల వాగు ప్రాజెక్టు ఉన్నది అని తెలియజేసారు. పచ్చటి వాతావరణం లో ఈ సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గారు అభిప్రాయం వ్యక్తం చేశారు రానున్న రోజుల్లో ఇంకా ఇలాంటి వేడుకలు ఘనంగా ఏర్పాటు చేసుకోవాలని ఆ దేవ దేవుళ్ల ను, అమ్మవారిని కోరిన ఎమ్మెల్యే గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుక్కల గుడూరు గ్రామ రైతు సోదరులకు తీపి కబురు తెలిపారు అతి త్వరలో బండల వాగు ప్రాజెక్టు ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించడం జరుగుతుంది అని వారికి తెలియజేసారు ??కుక్కల గుడూరు గ్రామం అంటే తనకు అమితమైన ప్రేమ ఉంది అని, ఈ గ్రామ అభివృద్ధి కోసం , ఈ గ్రామ ప్రజలు సంతోషంగా ఉండడానికి , ఈ గ్రామ అవసరాల కోసం ప్రజాపాలన అందించడానికి నేను ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని ఎమ్మెల్యే గారు భరోసా కలిపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, మరియు వైస్ చైర్మన్, పాలకుర్తి మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, బసంత్ నగర్ యూనియన్ నాయకులు,కుక్కల గుడూరు గ్రామ నాయకులు, ప్రజలు, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు ,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. లిఖని కల్చరల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పురస్కరించుకొని కైట్ ?? ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈరోజు స్థానిక పీజీ కాలేజీ గ్రౌండ్ వేదికగా ఖని కల్చరల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ఘనంగా కైట్ ?? ఫెస్టివల్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ముఖ్య అతిథిగా ముందుగా భోగి మంటలను.అంటించి అనంతరం కైట్ ఫెస్టివల్ పాల్గొని పతంగిని ఎగరవేశారు.ఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకులు మేధావులు ,సింగరేణి కార్మికులు,వ్యాపార వేత్తలు, యువకులు,విద్యార్థులు,సంబంద వార్గాల ప్రజలందరూ కుటుంబ సభ్యులందరూ అధికసంఖ్యలో హాజరయ్యి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఖని కల్చరల్ క్లబ్ నిర్వహణ కమిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు ఇవ్వగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.





## మహిళల సృజనాత్మకతకు ప్రోత్సహం కల్పించడం ద్వారా వారి ఆత్మ విశ్వాసం పెరుగుతుంది

### పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**కొడకండ్ల,జనవరి15(అక్షరం న్యూస్):**
కొడకండ్ల మండల కేంద్రంలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. సాంప్రదాయ ఆచారాలను, కళాత్మక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి.విజేతలకు బహుమతులు స్థానిక పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా అందజేయబడినాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని,ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి,భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడం లో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వారు పేర్కొన్నారు.సమాజ సేవలో భాగస్వామ్యం హనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని,సామాజిక సేవలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పోటీల్లో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తూ విజేతల ప్రతిభను ప్రశంసించారు.ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందిందని,ఇది కేవలం సాంస్కృతిక కార్యక్రమమే కాకుండా మహిళల సామర్థ్యాలను వెలికితీసే ప్రయత్నంగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి విరాళం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 15 అక్షరం న్యూస్:**
మండలంలోని వెన్నపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 2004-05 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి ఉదుత శ్రీనివాస్ తాను చదివిన పాఠశాలకు రూ 10 వేల రూపాయల విరాళంగా ప్రకటించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రదానొపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతి ఒక్కరు చదివిన పాఠశాల ను మరవవద్దని తెలియజేశారు

## డబ్బు చప్పుల నడుమ పెద్దమ్మ తల్లి బోనాలు.. పాల్గొన్న మాజీ ఎంపీపీ



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 15 అక్షరం న్యూస్:**
మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలు మంగళవారం ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కుల బాంధవుల ఆహ్వాన మేరకు కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పాల్గొన్నారు ఇందులో భాగంగా ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ తల్లికి డప్పు చప్పుల నడుమ బోనాలు శివసత్తుల పూనకాల మధ్య పూరవీధుల గుండా అమ్మవారి ఆలయానికి చేరుకొని మొక్కులు సమర్పించుకున్నారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు అలాగే ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజనావేన సదయ్య, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎనగంటి రవి, ధ్యాగటి రామచంద్రం,మాజీ సర్పంచ్ లు మాదాసి సతీష్, దాసరి నరేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సోన్నాయిటెంకం శివరామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ బంగారి రమేష్, గ్రామ యువత అధ్యక్షులు రానవేన క్రాంతి రానవేన శ్రీనివాస్, తాండ్ర సురేష్,జంపి, ఎనగంటి నవీన్, బందెల శ్రీనివాస్, మద్దుల నరేష్ మోటం రాజశేఖర్,మరియు ముదిరాజ్ కుల బాంధవులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మణ్ కుటుంబానికి బియ్యం అందజేత



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 15 అక్షరం న్యూస్:**
మీడియా కథానికి మరియు కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ప్రెస్ మీట్ చూసి స్పందించి మంతెన లక్ష్మణ్ కుటుంబానికి మేమున్నామంటూ ముందుకు వచ్చి కట్కూరి మల్లయ్య (మడిపల్లి వాస్తవ్యులు) 50 కిలోల బియ్యాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో సొన్నాయిటెంకం శివరామకృష్ణ, సిరిసేటి ఐలయ్య,తాండ్ర సురేష్, తాండ్ర గోవర్ధన్, మంతెన రామస్వామి, పాల రఘు, అనుముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - గ్రామ సభల ద్వారా తుది లబ్ధిదారుల ఎంపిక**
**- జనవరి 26 నుంచి 4 నూతన పథకాల అమలు - వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం వర్తింపు**
**- 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమి లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**
**- ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 15 అక్షరం న్యూస్**
అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని లోని శ్రీ లక్ష్మీ భారతి ఫంక్షన్ హాల్ లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై నిర్వహించిన మంథని నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయబోతున్న 4 నూతన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను, అనర్హులను ఎంపిక చేసి గ్రామ సభ ల ద్వారా ఆ జాబితాను ఆమోదింప చేసుకోవాలని అన్నారు. గ్రామ సభ ల ద్వారా ఆమోదింప చేసుకున్న జాబితా జనవరి 25 లోపు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ , సంబంధిత అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ....), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని జీపి వారిగా మ్యాప్ చేయాలని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితా పై ఏవైనా అభ్యంతరాలు వస్తే సంబంధిత ఎంపిడీఓ 10 రోజుల లోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ లు నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో స్క్రూటినీ నిర్వహించి 13.93 లక్షల దరఖాస్తులను మొదటి విడతలో పరిశీలనకు జిల్లాలకు అందిస్తున్నారని, మనకు వచ్చిన దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకోని, గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకొవాలని, ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా



అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేయాలని అన్నారు. జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జడ్పీ సీఈవో , జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలో గెలుపు ఓటమిలను క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 15.**
ముగ్గుల పోటీలలో గెలుపు, ఓటమిలను క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పురపాలక సంఘ పరిధిలోని గుమ్ముడూరు 29వ వార్డులో సూర్ణపు సావిత్రమ్మ స్మారకార్థం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాలు బోయిన సునీత అధ్యక్షతన జరిగింది.ఈ సభకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో ఆటల ముగ్గుల పోటీలను గెలుపోటములుగా తీసుకోవాలని తెలిపినారు. సంక్రాంతి పండుగ అంటే ప్రకృతి పండుగని పల్లె పండుగల పరిగణిస్తారని అన్నారు. శ్రమైక జీవన కృషితో పాడి పంటలు ఇళ్ల లోగిల్లలో దాన్యపు రాశుల ముంగిల్లా లో జరుపుకునేది సంక్రాంతి పండుగ అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఐద్వ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి గాడిపల్లి ప్రమీల, పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్, యస్ మల్లారెడ్డి, కుర్ర మహేష్, రావుల రాజు, ముగ్గుల పోటీల నిర్వకులు బేతమల్ల విజయలక్ష్మి, నూనె శ్రీనివాస్ మట్టె నరేష్ మహిళా సంఘం నాయకులు ముల్క వసంత, జక్కుల శ్రీవాణి యనమల శ్రావణి కొచ్చర్ల వసంత పులి ఉమా శిరీష రేణుక రాజ్యలక్ష్మి పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్నేతలుగా గోగుల ఐలేష్ దైద సురేందర్ నాథ్ పాల్గొని జడ్జిమెంట్ చేసినారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలుగా మొదటి బహుమతి సూర్ణపు శైలజ , 2వ బహుమతి అంగన్వాడి టీచర్ నాగమణి ,3వ బహుమతి యనమల శ్రావణి ఐదు కన్సోలేషన్ బహుమతులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించినారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న మాల కుల పెద్దమనిషి రిటైర్డ్ రైల్వే ఎంప్లాయ్ సుర్నపు ముత్తయ్య రాయికంటి లక్ష్మయ్య నీరుడు జంపయ్య సుర్ణపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 15 అక్షరం న్యూస్,**
ప్రభుత్వం జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించే 4 నూతన కార్యక్రమాల ద్వారా పారదర్శకంగా అర్హులకు లబ్ధి చేకూర్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం అమర్ చంద్ కళ్యాణ మండపంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై నిర్వహించిన పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ....), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. మన అర్జిల్లాకు పరిశీలనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకోని, గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకొవాలని, ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేయాలని అన్నారు. జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జడ్పీ సీఈవో నరేందర్, డిసిఒ శ్రీ మాల , ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తాహసిల్దార్ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అజయ్ కుమారుడు, కుమార్తెను ఆశీర్వదించిన హుస్సేన్ నాయక్



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 15.**

వెన్నమల్ల అజయ్ కుమార్ కుమార్తె, కుమారులను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆశీర్వదించారు. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు వెన్నమల్ల అజయ్ కుమార్ కుమార్తె నూతన చీర కట్టు అలంకరణ, కుమారుడి పంచ కట్టు కార్యక్రమం బుధవారం జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ వారిని ఆశీర్వదించారు. వారి వెంట మాజీ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రామచంద్రయ్య, నాయకులు అశోక్, తదితరులు ఉన్నారు.

## కోమటి కుటుంబాన్ని పరామర్శించిన శాసనసభ్యులు



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 15.**

భూక్యా కోమటి కుటుంబాన్ని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ పరామర్శించారు. పురపాలక సంఘ పరిధిలోని పదో వార్డ్ వీరారం తండాలో ఇటీవల భూక్య కోమటి మృతిచెందగా బుధవారం దశదిన కర్మ సందర్భంగా శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ వారి గృహానికి వెళ్లి కోమటి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కోమటి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట స్థానిక వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీను,నరేష్, వార్డ్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు పాల్గొని స్వామివారి స్వర్ణాభరణాల పెట్టెలను శిరస్సున ధరించిన.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్...



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 15 (అక్షరంన్యూస్)**

మకర జ్యోతి సందర్భంగా వైరా అయ్యప్ప స్వామి వారి ఆభరణాల ఊరేగింపు పాల్గొని స్వామివారి స్వర్ణాభరణాల పెట్టెలను శిరస్సున ధరించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్...మకర సంక్రాంతి రోజున స్థానిక వ్యాపారవేత్త కొప్పురావూరి స్టీల్స్ యాజమాన్యం గురు స్వామి కొప్పురావూరి శబరినాథ్ ఏర్పాటుచేసిన మకర జ్యోతి దర్శనం కార్యక్రమం సందర్భంగా ఆ మణికంఠుని స్వర్ణాభరణాలతో కాలినడకన వైరా రామాలయం స్ట్రీట్ నుంచి అయ్యప్ప స్వామి దేవస్థానానికి శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ స్వర్ణాభరణాల పెట్టెలను శిరస్సున ధరించి.. వడివడిగా అడుగులు వేసుకుంటూ.. సన్నిధానం వచ్చారు.. ఈ కార్యక్రమంలో వైరా మండల పరిసర ప్రాంతాల భక్తులు స్వాములు, కొప్పురావూరి వెంకటకృష్ణ, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, వాడపల్లి రామారావు, తదితరులు పాల్గొన్నారు...

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలిసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్...



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 15 (అక్షరంన్యూస్)**

ముదిగొండ మండలం లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో మర్యాదపూర్వకంగా కలిసి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, నాయకులు పగడాల మంజుల, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు..

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి...

### క్రీడల్లో గెలుపు ఓటములు సహజం.. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు

**పెద్దపల్లి రూరల్ జనవరి 15 అక్షరం న్యూస్**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాదర వేణి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్స్ బుధవారం సాయంత్రం ముగిసాయి. ఇందులో విజేతలైన వారికి స్థానిక నాయకులతో కలిసి బహుమతులను పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ క్రీడల్లో ఓడినా గెలిచినా నైపుణ్యం అభివృద్ధి చెందుతుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. తెలుగు వారి సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబింప చేసే సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ క్రీడ అయినటువంటి కబడ్డీ టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడలు క్రమశిక్షణకు దోహదపడతాయన్నారు. ఈ టోర్నమెంట్స్ ను స్ఫూర్తిగా తీసుకొని అన్ని గ్రామాల్లో ఇలాంటి గ్రామీణ క్రీడలు నిర్వహించాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. విన్నర్ గా నిలిచిన వెంకట్రావుపల్లి జట్టుకు రూ.10 నగదు బహుమతిని, రన్నర్ గా నిలిచిన కాపులపల్లి జట్టుకు రూ .5 వేల నగదు బహుమతిని, షీల్డ్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి ఎడెల్లి శంకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జడల రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు సాయి, సుకన్య, గాజుల ప్రవీణ్, నల్లపు తిరుపతి, పిట్టల స్వామి, పలువురు పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు



# స్నేహం ఐక్యతను పెంపొందించాలి...

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 15 (అక్షరంన్యూస్)**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు పి డి ఎస్ యు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో యువతీ యువకులను ఉత్సాహ పరిచేందుకు సంక్రాంతి సందర్భంగా గ్రామీణ క్రీడలు ముగ్గులు, శంషా నిమ్మకాయ, కుండ కొట్టుడు పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రజాపంథా మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన సభలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ క్రీడలు ముగ్గుల పోటీలు, నిమ్మకాయ శంషా ఆట డాన్స్ పోటీలు నిర్వహించడం వలన యువతి యువకుల్లో ఐక్యత, స్నేహం, సుహృద్భావ వాతావరణం, మానసిక ఉల్లాసం, ఆత్మీయత పెరుగుతాయని అన్నారు. నేడు సమాజంలో విష సంస్కృతి,అవిద్య, అజ్ఞానం, మూఢనమ్మకాలు, పేదరికం, మోసాలు,స్త్రీలపై అత్యాచారాలు, ప్రభుత్వాలు మద్యపాన వ్యాపారాలు చేయడం,త్రాగిన ప్రజలు ప్రక్కదారులు పట్టడం వలన,శ్రమ సంస్కృతి మరుగున పడిపోతుందని, పెట్టుబడిదారీ వర్గాలు లాభ పడుతున్నాయని అన్నారు. ప్రజలను విభజించి పాలించే పరిస్థితులు నేడు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. సినిమాలు, టీవీ సీరియల్లో ప్రజలలో ఈర్ష ద్వేషాలు, పగ, కక్షలు, కార్పన్యాలు పెంచుతున్నయనీ అన్నారు. కుటుంబాలలో కలతలు, తగాదాలు సృష్టిస్తున్నాయని వారు విమర్శించారు. ప్రజా వ్యతిరేకమైన సాహిత్యాన్ని నిషేధించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి పిడిఎస్యు రాష్ట్ర నాయకులు కాంపాటి పృథ్వి గుమ్మడి పవిత్ర టిపిటిఎఫ్ నాయకులు గుమ్మడి పాపారావు గుమ్మడి సమ్మయ్య మాస్ లైన్ మండల నాయకులు బిక్క సాని భాస్కర్ రంగ్య వెంకన్న సూర్య పాక అనసూయ సరోజిని ధరావత్ సక్రు రామారావు కనకరాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటపల్లి గ్రామంలో లిఫ్ట్ నీళ్లు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు..

### చౌటపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ నీళ్లు ఇచ్చిన మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 14 (అక్షరంన్యూస్)**

పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం చౌటపల్లి గ్రామ పరిసర ప్రాంతాలకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ పాలేరు నియోజకవర్గంలో ఉన్న బిడు భూములకు నీళ్లను అందించాలనే సంకల్పంతో పాలేరు చెరువు నుండి బచ్చోడు దాక పైప్ లైన్ వేసి నీళ్లను అందించారు. ఈ మధ్య కాలంలో వచ్చిన అకాల వరదల్లో అంత మునిగి పోవటంవలన, ట్రాన్స్ఫర్మ్ సామాన్లు దొంగలు దొంగిలించడం వలన చౌటపల్లి, బోడియాతండా, పురియా తండా గ్రామ రైతులు పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలియచేశారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి వెంటనే స్పందించి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి కి చెప్పగా వారు స్పందించి వారం రోజుల్లో ఆ పనిని పూర్తి చేయించి సంక్రాంతి పండుగైన ఈ రోజున నీళ్లు విడుదల చేయించి రైతుల మొహాల్లో ఆనందం కల్పించారు. నీళ్లు రావడంతో యాసంగి పంట కూడా పండుతుందని రైతులు, గ్రామ నాయకులు కొవ్వూరి పెద్ద వెంకట్ రెడ్డి, కందల రవి, బోడ వీరు నాయక్, మక్కా రామకృష్ణ, గండు రామన్న తుర్కా వెంకన్న గుర్రాల నాగన్న వెంకన్న, గుమ్మడేల్లీరాజు, మల్లయ్య, వెంకన్న, అందరు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు...

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 15 (అక్షరంన్యూస్)**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. మంగళవారం గండుగలపల్లిలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, మాజీ జడ్పిటిసి మూకర ప్రసాద్, అయినాల నరసింహారావు తదితరులు ఉన్నారు.

# శతాబ్ది ఉత్సవాల సభను జయప్రదం చేయండి...

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 15.**

శతాబ్ది ఉత్సవాల సభను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశం రేషపల్లి నవీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జనవరి 25న జిల్లా కేంద్రంలో వేలాది మందితో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. నాటినుండి నేటి వరకు నిత్యం దేశంలో ఉన్న ప్రజల కోసమే సిపిఐ పోరాడుతుందని పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుండి 5,000 మందితో ఈనెల 25న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదే రోజు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం, రైతాంగ సాయుధ పోరాట వీరుడు మానుకోట తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ విగ్రహం ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి, బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈనెల 25న జిల్లా కేంద్రంలో జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది సిపిఐ శ్రేణులు సానుభూతిపరులు శ్రేయోభిలాషులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి,వెలుగు శ్రావణ్, జలగం ప్రవీణ్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, మంద శంకర్, పద్మ హర్షవర్ధన్, మైస శ్రీనివాస్, తోట రమేష్, కీసర ప్రవీణ్ రెడ్డి, కూరాకుల పాల్, బల్లెం శ్రీకాంత్, మెతుకు కుమార్, బాలు, ఏసోబు, వికాస్ వెంకటేష్, మల్లికార్జున్, డి రమేష్, ఐలయ్య, రాగం మల్లయ్య, బానోతు ప్రవీణ్ ఓం ప్రకాష్ కొమ్ము యాకయ్య అనిల్ నాగేంద్రబాబు లక్ష్మీ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# గోల్లెన్ పాడ్‌లో సామూహిక రైతు దీక్ష...

**50 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్ సింగ్ దల్లేవాల్ కు మద్దతుగా**

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 15 (అక్షరంన్యూస్)**

వైరా:- చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ 50 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్ సింగ్ దల్లేవాల్ కు మద్దతుగా వైరా మండలం గోల్లెన్ పాడ్ లో సామూహిక రైతు దీక్ష నిర్వహించారు. జగ్జత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలకు ముప్పు ఏర్పడితే అందుకు కేంద్ర ప్రభుత్వం భాధ్యత వహించాల్సి ఉంటుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు బొంతు రాంబాబు, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం వైరా మండలం గోల్లెన్ పాడ్ లో సామూహిక రైతు దీక్ష ప్రారంభించి ప్రసంగించారు. బొంతు రాంబాబు,కిలారు శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగం లో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం పరిష్కారం చేయాలి అని,రైతులు పండించిన పంటలు కు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ పంజాబ్ హర్యానా సరిహద్దులో ఖనేరీ లో 50 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలు కాపాడాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలం గా వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షోభం లో ఉన్నారు అని అన్నారు,గత ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా నల్ల చట్టాలను రద్దు చేసి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదు అన్నారు మరోవైపు నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం అమలు చేయాలని ప్రయత్నం చేయడం వల్ల, ప్రైవేట్ వ్యవసాయ మార్కెట్లు కు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ద్వారా ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లు దివాళా తీసే అవకాశం ఉందని అన్నారు, పంజాబ్ హర్యానా రైతులు ఆందోళన, పోరాటం కేవలం ఆ ప్రాంత రైతులు కోసం కాదు అని, దేశవ్యాప్త రైతులు ప్రయోజనం ఉందని గ్రామ, గ్రామ న జగ్జత్ సింగ్ దల్లేవాల్ కు మద్దతుగా సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించాలి అని అన్నారు, పెరుగుతున్న పెట్టుబ



డులు కి సమాన స్థాయిలో రైతులు పండించిన పంటలు కు గిట్టుబాటు ధరలు పెరగకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు రైతులకు ఇవ్వాలని కోరారు.తెలంగాణ రైతు సంఘం నాయకులు నల్లమోతు వెంకటనారాయణ, అమరనేని వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు ఆళ్ళ శ్రీనివాసరావు,వెంపటి రాజా,చంద్ర ప్రసాద్,చంద్ర రామ్, రాజేంద్ర ప్రసాద్,ఆళ్ళ రాంబాబు,వెంపటి వెంకట్రావు, నల్లమోతు రాజా బాబు, అమరనేని సాంబశివరావు,కంచర్ల శ్రీనివాసరావు,బలబంతుల కృష్ణ,చంద్ర నాగేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులను పరిశీలించిన -మున్సిపల్ చైర్మన్ జి చిన్న దేవన్న



**గద్వాల జిల్లా/అయిజ మండలం/జనవరి15/అక్షరం న్యూస్:**

-మండల పరిధిలో అయిజ పురపాలక సంఘం పరిధి లో 11వ వార్డులో సిసి రోడ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ జి చిన్న దేవన్న బుధవారం నా పరిశీలించారు. అనంతరం 11 వ వార్డులో స్టేట్ మ్యాచింగ్ ఫండ్స్ నుండి 5 లక్షల రూపాయల తో గోపాల్ ఇంటి నుండి కూరగాయల బీమక్క ఇంటి వరకు మరియు విష్ణు వర్ధన్ రెడ్డి ఇంటి నుండి కరాటే వేణు ఇంటి వరకు సిసి రొడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

## ఆర్డీఎస్ రైతులు అధైర్య పడకండి

**-తెలంగాణ ప్రాంతానికి చేరుకున్న ఆర్డీఎస్ నీరు**

**-మరో రెండు రోజుల్లో తుమ్మిల లిఫ్ట్ ద్వారా రైతులకు నీరు అందుతాయి**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి15/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోతెలంగాణ సరిహద్దు అయిజ మండలం, సింధనూర్ గ్రామం వద్ద ఆర్డిఎస్ డి-12ఏ వద్ద బుధవారం 4 అడుగుల పైనే పారుతున్న యాసంగి సాగునీరు. సాయంత్రానికి డి-20 ఉప్పల వరకు చేరే అవకాశం ఉంది. కేసి కెనాల్ కు పెట్టిన 2.5 ఇండెంట్ నీరు శుక్ర, శని వారాలు తుమ్మిళ్ల లిఫ్ట్ ద్వారా రైతులకు అందే అవకాశం ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.

## భీమ్ వారియర్స్ క్యాలెండర్స్ ఆవిష్కరణ చేసిన... వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 15 (అక్షరంన్యూస్)**

వైరా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ భీమ్ వారియర్స్ క్యాలెండర్లు ఆవిష్కరణ చేశారు.భీమ్ వారియర్స్ ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమాలు, ఎజెండాలను తెలుసుకొని అభినందించి ప్రతినిధులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు...వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ మహనీయులు ఆశయాలను,అంబేద్కర్ స్ఫూర్తితో ముందు తిసుకొని వెళ్ళలాలి అన పేద వర్గాల కొరకు విద్య,వైద్య,ఉపాధి కార్యక్రమాలు చేయ్యలనీ అధే విధంగా గురుకుల విద్యాయాలలో, ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మెరుగైన ఫలితాలు సాధించిందు మా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు..అదేవిధంగా భీమ్ వారియర్స్ సభ్యులు గురుకులాలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో పేద వర్గాల విద్యార్థుల కొసం చెస్తున్నా ప్రొగ్రామ్స్లు మరియు విద్యార్థులు జాయిన్ అవ్వడానికి ప్రవేశపరీక్షల గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ వారియర్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఉదయ్ స్వేరో, నాయకులు శ్రీకాంత్ స్వేరో,కొటి,రాము స్వేరో,రంజిత్, సందీప్, ఉపేందర్ , వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజి అద్యక్షులు అశోక్ గారు కోణిజర్ల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## మద్దెల యాదగిరి స్మారకార్థం కబడ్డీ పోటీలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జనవరి 15:**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని మండేలగూడెం గ్రామంలోమద్దెల చిన్న యాదగిరి స్మారకార్థం ఆయన కుమారుడు మద్దెల కరుణాకర్ యవతలో కబడ్డీ ఆటపై మరింత ఆసక్తి కలిగించాలనే సంకల్పంతో మంగళవారం కబడ్డీ క్రీడ పోటీలను నిర్వహించారు. క్రీడ పోటీలలో రామరాయనిబంగ్లాకు చెందిన జట్టుకు ప్రథమ స్థానం లబించగా, మండేలగూడెం జట్టుకు ద్వితీయ, వెల్ది జట్టుకు తృతీయ స్థానాలు లబించాయి. కార్యక్రమంలో కబడ్డీ పోటీల నిర్వాహక కమిటీ సభ్యులు పుప్పాల వేణుకుమార్, పిట్టల రజనీకాంత్, గ్రామ పెద్దలు ఉత్తేపు సత్యనారయణ, గాదె సిద్దేశ్వర్, గాదె వెంకటేశ్వర్లు, గందం సత్యనారయణ, చింతలబాలకృష్ణ, గుజుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే నుంచి 4 కొత్త ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలి....

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షి**

**రామగుండం నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ న్యూస్**

జనవరి 26 నుంచి 4 కొత్త ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం ఎన్టిపిసి లోని మిలీనియం ఆడిటోరియంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై నిర్వహించిన రామగుండం నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ డి.వేణు (రెవెన్యూ), అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. మన పరిశీలనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకోని, గ్రామాల/ వార్డుల వారీగా అర్హులను ఎంపిక చేసుకొవాలని, ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు.సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు.రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు (రైస్ మిల్ పెట్రోల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ....), నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రొడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని అన్నారు.భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు.గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేయాలని అన్నారు.జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డిఓ గంగయ్య, తహసిల్దార్ కుమారస్వామి, పాల్గొన్నారు.

## ఠాగూర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 15(అక్షరంన్యూస్)**

వైరా స్థానిక ఠాగూర్ విద్యాలయం లో 2013-14 సంవత్సరం లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో స్థిర పడిన విద్యార్థులందరు కలిసి తాము చదువుకున్న రోజులలో ని తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. కరస్పాన్డెంట్ సంక్రాంతి రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఉన్నత స్థాయి కి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత ఆనాటి ఉపాధ్యాయులు రామకృష్ణ, మజీద్, రాంబాబు, మరియు పూర్వ విద్యార్థులు పవన్, హరిబాబు, రాకేష్, భార్గవ్, ఉమ, ఉమా సంధ్య, సరిత, ఉషారాణి , శ్రీలేఖ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు వేసిన ముగ్గులకు ఇంటింటికి ప్రోత్సాహకంగా టీ గ్లాసులు పంపిణీ.

**-స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు మాల మల్లికార్జున్**



**గద్వాల జిల్లా/అయిజ మండలం/జనవరి15/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలో మున్సిపాలిటీలోని మాలపేట వీధిలో మంగళవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో కాలనీలో మహిళలు వేసిన ముగ్గులకు ఇంటింటికి ప్రోత్సాహకంగా టీ గ్లాసులు, వివిధ రకాల వస్తువులు బహుమతుల రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాల మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని కనుల పండుగగా జరుపుకోవాలని, కులమతాలకతీతంగా సంతోషంగా ఉండాలని, ధన్య రాశులు పుష్కలంగా పండి,రైతుల ఇండ్లలో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు మాల మల్లికార్జున్,మరియు మునిస్వామి,మహేంద్ర,రవి, శ్రీకాంత్,సాయి,గోపాల్, కిషోర్ సురేష్,శివ,సంతోష్, చిన్న,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకం అందించాలి...

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 15.**

అరులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కే. వీర బ్రహ్మచారి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడానికి జిల్లా యంత్రాంగం, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ విస్తరణ అధికారులు, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందే విధంగా కృషి చేస్తూ విధులు నిర్వహించాలని ఆదేశించారు.అందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగర్ అన సూచించారు.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల చేత సర్వే నిర్వహించడం జరిగిందన్నారు, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన





రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని అందుకోసం ప్రత్యేకంగా అన్ని విభాగాలతో కలిపి ఒక బృందంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిసిఓ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సిపిఓ సుబ్బారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, డి ఎ వో విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ డి డి సురేష్, డి హెచ్ ఓ మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సంక్రాంతి వేడుకలు

### ఘనంగా కనుమ పండగ..

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 15 (అక్షరంన్యూస్)

వైరా మండల వ్యాప్తంగా మూడు రోజులు సంక్రాంతి పండుగను మహిళలు పిల్లలు పెద్దలు బంధుమిత్రులతో కొత్త అల్లుళ్లతో ఉత్సాహంగా ఉల్లాసంగా భోగి సంక్రాంతి కనుమను ఆనందోత్సవాలు మధ్య జరుపుకున్నారు. ఆత్మీయ అనుబంధాల పల్లె లో గిళ్ళలో నిజమైన సంక్రాంతి పండగ కనుమ పండుగ నాడు కాను వచ్చింది పూజారి చెప్పిన ప్రకారం కనుమనాడు కాకి కూడా మునుగుతుంది కనుమనాడు కాకి కూడా ప్రయాణం చేయదని పెద్దలు చెబుతారు. తెలుగువారు కనుమనాడు పితృదేవతలను ప్రీతికరంగా గారెలు వండుతారు వివిధ రకాలుగా మాంసాన్ని వండుకుంటారు. పశువులను పూజిస్తారు రైతుతోపాటు ఆరుగాల శ్రమించే బసవన్నలకు అలంకరణతో ప్రత్యేక పూజలు జరిపారు మానవ మనకొడుకు సహకరించి పశుపక్షాదులకు కృతజ్ఞతలు చెల్లించుకునే ముహత్తరపర్వం కనుమ పండుగని తెలుగువారి నమ్మకం తెలుగు వారి సంక్రాంతి మూడు రోజులు పండగ భోగి మకర సంక్రాంతి తర్వాత మూడో రోజు కనుమ పండుగ పల్లెల్లో ఆనందోత్సవాలు మధ్య కనుమ పండుగ జరుపుకోవడం పశువుల పండుగ కనుమ రోజు ఎటువంటి ఆర్భాటాలు పూజా కార్యక్రమాలు



ముగించుకొని పశువులు అలంకరణకు సిద్ధమవుతారు పశువులను శుభ్రంగా కడుగుతారు. వాటికీ ముఖాలకు కొమ్ములకు తోకలకు గిట్టలకు పసుపు పూసి కుంకుమ బొట్లు పెడతారు పూలదండలతో అలంకరిస్తారు. మెడలో గంటలు కడతారు ధరింప చేస్తారు. పశువులు కొట్టాల ముందు పోయి ఏర్పాటు చేస్తారు. పొంగలి తో పాటు అన్నం కూరలు వండుతారు. ఆ పొంగలిని దేవుళ్ళకు నైవేద్యం పెట్టిన తర్వాత పశువులకు తినిపిస్తారు సంక్రాంతి పండుగలు చివరి రోజున జరుపుకునే కనుమ కర్షకుల పండుగని పాడిపంటలు సంపదను లక్ష్మీ స్వరూపంగా అర్పించే రోజు కనుమని ప్రకృతి స్వరూపిణి అయిన అమ్మ ఆరాధన విశేషమే ఈ కనుమ రోజున తెలిపారు కనుమ రోజున ముత్తైదులను తమ ఇంటికి ఆహ్వానించి పసుపు కుంకుమలు నువ్వులు పిండి మొదలైనవి ఇచ్చి సువాసి పూజలు నిర్వహించారు. ఏడాదంతా పాడిపంటలకు తోడ్పడిన పశువులకు కృతజ్ఞతలు చెప్పటానికి జరుపుకునేది కనుమ పండుగని వివరించారు బోగినాడు పిల్లలకు భోగి పండ్లను పోసి పెద్దలు ఆశీర్వదించారు. వైరాలో ప్రతి ఇంటి ముందు గొబ్బెమ్మలతో రంగ రంగ వైభవంగా రంగులు దిద్ది ముత్యాల ముగ్గులను తీర్చిదిద్దారు రథం ముగ్గులతో లోగిల్లు నిండిపోయాయి . పిల్లలు యువత పతంగులను ఎగరేశారు. కోడిపందాల తో సందడి నెలకొంది పండుగ అంటేనే మంచికి మర్యాదలకు పెట్టింది పేరు అందునా సంక్రాంతి పెద్ద పండుగ కొత్త అల్లుళ్ల కు మర్యాదలు చేసి ఆనందంపజేశారు సంక్రాంతి పండుగ పురస్కరించుకొని లైఫ్ స్టైల్ అధినేత తడికమళ్ళ దుర్గారావు దంపతుల కొత్త అల్లుడైన నంబూరి భరత్ సాయి కి 365 రకాల పిండివంటలతో అల్లుడికి కూతురికి మర్యాదలు చేశారు.

## నాలుగు సంక్షేమ పథకాల సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ..
- అర్హులందరికి ప్రభుత్వ ఫలాలు అందాలి..
- 4 క్రొత్త పథకాల అమలుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 15 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం అమలు చేయనున్న 4 పథకాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు జారీచేసిందన్నారు. పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు పథకాల లబ్ది పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతు భరోసా క్రింద ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలన్నారు. జిల్లాలో మొత్తం 589 గ్రామాలు ఉండగా, 380 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయన్నారు. గ్రామాల వారిగా పాస్ బుక్ లను విభజించాలన్నారు. ఆర్ఐ, ఏఇఓ లు క్షేత్ర తనిఖీలు చేసి, వ్యవసాయ యోగ్యం, వ్యవసాయ యోగ్యం కాని భూముల గుర్తింపు చేయాలన్నారు. నివేదికలకు ఒక ఫార్మాట్ రూపొందించి, క్షేత్ర అధికారులకు అందజేయాలన్నారు.

నేటి నుండి (గురువారం) నుండి సర్వే ప్రారంభించి, ఈ నెల 1లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 20 నుండి గ్రామ సభల నిర్వహణకు కార్యాచరణ చేయాలన్నారు. గ్రామ సభల్లో గ్రామ కార్యదర్శి తోపాటు, సంబంధిత శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గ్రామ సభ నిర్వహణకు విధి విధానాలు ఖచ్చితంగా పాటించాలని, వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారులు రీ వెరిఫై చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి సంవత్సరానికి 12 వేలు, రెండు విడతలుగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఉపాధిహామీ జాబ్ కార్డు ఉండి, భూమిలేక, గత సంవత్సరం కనీసం 20 రోజులు ఉపాధిహామీ పనులు చేసిన వారికి ఆత్మీయ భరోసా పథకానికి అర్హులన్నారు. లబ్ధిదారులకు జాబ్ కార్డ్ లో భూమి వుండకూడదన్నారు. పథక సర్వే ఈ నెల 18లోగా పూర్తిచేసి, 20న చేపట్టే గ్రామ సభల్లో ప్రజల ముందు ఉంచాలన్నారు.

క్రొత్త రేషన్ కార్డుల జారీకి మండల స్థాయిలో ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్ లు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి ధృవీకరణ బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి జారీచేసిన ఫార్మాట్ లో సర్వే నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే జిల్లా వ్యాప్తంగా ముగింపు దశకు చేరిందన్నారు. సర్వే సమయంలో ఒక గ్రామం/ప్రాంతంలో ఉన్న కాని, లబ్దిదారునికి భూమి ఏ గ్రామం/ప్రాంతంలో ఉంటే, ఆయా గ్రామ/ప్రాంతాల్లో మంజూరులు ఇవ్వాలన్నారు. ప్రతి దశలో ప్రభుత్వ మార్గదర్శకాలు తూ. చ. తప్పకుండా పాటించాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా తనిఖీలు పకడ్బందీగా చేయాలన్నారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిసిఎస్ఓ చందన్ కుమార్, డీఏఓ పుల్లయ్య, పిడి హౌజింగ్ బి. శ్రీనివాస్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డీఎల్పిఓ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి..

మండల ప్రత్యేక అధికారి కష్టాల సత్యనారాయణ,

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 15 (అక్షరంన్యూస్)



ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలకు అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలని వైరా మండల ప్రత్యేక అధికారి కష్టాల సత్యనారాయణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డుల జారీ అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు పథకం గురించి మండల స్థాయిలో గ్రామపంచాయతీ సెక్రటరీలకు మరియు మండల రెవెన్యూ అధికారులకు మండల వ్యవసాయ శాఖ అధికారులకు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి వైరా రైతు వేదిక నందు పథకాల అమలు గురించి మండల ప్రత్యేక అధికారి కష్టాల సత్యనారాయణ, మండల తాహసిల్దార్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమం నందు ప్రభుత్వం అమలు చేయనున్న పై నాలుగు పథకాల అమలు గురించి వీటి యొక్క విధివిధానాలు గురించి వివరించారు. ఈ నెల 16/01/2025 నుంచి 20/01/2025 తేదీ వరకు గ్రామస్థాయిలో సర్వే చేయడం జరుగుతుంది. అదేవిధంగా 21 నుంచి 24 వ తారీకు వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నందు మండల వ్యవసాయ అధికారి, మండల ప్రజా పరిషత్ అధికారి,అదే విధంగా మున్సిపల్ కమిషనర్ , ఏపీఓ, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, అదేవిధంగా ఐకెపి సిబ్బంది. మున్సిపల్ సిబ్బంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామలక్ష్మణ పల్లి లో వాలీ బాల్ పోటీలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -15(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం రామ లక్ష్మణ పల్లి గ్రామ ము లో మాజీ సర్పంచ్ దమ్మ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించారు.ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు ఆటను ఆస్వాదించాలని సూచించారు. యువకుల క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తూ వారిని క్రీడల పట్ల మక్కువ పెరిగేందుకు ఎంతగానో ఉపయోగపడుతాయి అన్నారు క్రీడకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు అభినందించారు.వాలీ బాల్ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రు 2000వేల రూపాయలను దమ్మ రవీందర్ రెడ్డి అందజేయగా రెండొవ బహుమతి రు 1000 రూపాయలు కోటగిరి కనకయ్య అందచేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువత పాల్గొన్నారు

## ఇంట్లో నిద్రిస్తున్న వ్యక్తి మృతి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -15(అక్షరం న్యూస్ )

ఇంట్లో నిద్రిస్తున్న వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన ముస్తాబాద్ మండల కేంద్రం లో చోటు చేసుకుంది. ముస్తాబాద్ ఏ ఎస్ఐ వెంకట రమణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోతుగల్ గ్రామానికి చెందిన తాలారి బాబు (42) కుటుంబసభ్యులతో కలిసి ముస్తాబాద్ లో అద్దె గదిలో జీవిస్తున్నారు. వృత్తి రీత్యా బాబు మిషన్ భగీరథ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడని తెలిపారు. మృతుని భార్య వనజ సంక్రాంతి పండుగ సందర్భంగా తన పుట్టినిల్లు అయిన హైదరాబాదుకు పిల్లలతో కలిసి వెళ్లిందని తెలిపారు.మృతుడు తాను నివసిస్తున్న ఇంట్లో ఒంటరిగా పడుకున్నా తరువాత గుండెపోటుతోనో.. ఇతరత్రా కారణాలతో మృతి చెందాడని మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు మృతునికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు కలదని ఏఎస్ఐ తెలిపారు

## క్రీడలతో మానసికోల్లాసం

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -15(అక్షరం న్యూస్ )

క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారు.బుధవారం వారి ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మండల స్థాయి వాలీ బాల్ టోర్నమెంట్ ను స్థానిక కాంగ్రెస్ శ్రేణులు తో కలసి ప్రారంభించారు.క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందని. అన్నారు యువత ప్రస్తుత కాలంలో చరవాణి లకు పరిమితం అయ్యారని, వారికీ సంప్రదాయ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని కలిగించి క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాన్ని పెంపొందించడానికి ఈ టోర్నమెంట్ ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు చదువుతోపాటు క్రీడల్లో రాణించే వారికి బంగారు భవిష్యత్తు ఉం టుందన్నారు. యువత క్రీడల్లో రాణించి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారుయువత పక్కదారి పట్టకుండా మానసికంగా, శారీరకంగా ఉండేందుకు క్రీడా స్ఫూర్తి తప్పకుండా అలవరచుకోవాలని తెలిపారు

క్రీడలను,క్రీడాకారులను ప్రోత్సహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు,ఎల్లప్పుడూ ముందుటుందిఅన్నారు .క్రీడల్లో ఇతరత్రా నైపుణ్యాలు చూపెట్టిన వారికి కూడా ప్రోత్సహ బహుమతులు అందజేయున్నట్టు తెలిపారు.ఈ టోర్నమెంట్ లో 16జట్లు పోటీలో పాల్గొన్నాయి అని, గురువారం ఉదయం సెమీ ఫైనల్ ఫైనల్ ఆటలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందచేయనున్నట్లు తెలిపారు ,యువత మండల స్థాయి నుండి జిల్లా, రాష్ట్రస్థాయి వరకు క్రీడా పోటీల్లో ఎదగాలని వారు ఆకాంక్షించారు గెలుపొందిన మొదటి విజేతలకు రు 3,333 రూపాయలు ద్వితీయ బహుమతిగా ఒక వెయ్యి 666 రూపాయలు జట్లకు అందచేయనున్నట్లు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శీల ప్రశాంత్. ఎన్ ఎస్ యు ఐ జిల్లా కన్వీనర్ మిడి దొడ్డి బాను, రంజాన్ నరేష్, ఉచిడి బాల్ రెడ్డి ,వేముల సత్యం గౌడ్ తాళ్ల విజయ్ బద్ది పడిగే అనిల్, అన్నం శ్రీధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల యువత పాల్గొన్నారు

# సంబురంగా సంక్రాంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -15(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతలు వేగువ జామున లేచి ఇళ్లముందు రంగురంగుల ముగ్గులు వేసి, అవుపేడతో గొబ్బెమ్మలు, నవ ధాన్యాలు, రేగుపళ్ళు, పూలు పెట్టి పూజలు నిర్వహించారు.సోమవారం పిల్లలకు బోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు. ఆలయాల్లో చిన్న, పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు నోముకొని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఇంటింటా పిండి వంటలు చేశారు. ఈ సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది.ముత్యాల ముగ్గులు, బొమ్మల కొలువులు, పిండి వంటల గుమగుమలతోపాటు ఆకాశంలో పతంగులతో సందడి నెలకొంది. ఏడాదిలో పన్నెండు సార్లు 12 రాసుల్లో సూర్యుడు సంక్రమణ జరుతుందని పూర్వీకులు చెబుతుంటారు. అలాగే సూర్యుడు ధన రాశి నుంచి మకర రాశిని ప్రవేశించే రోజును సంక్రాంతి పండుగ నిర్వహిస్తారని పండితులు తెలిపారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

### వసతి గృహాలలో పరిశుద్ధత పట్ల నిర్లక్ష్యం తగదు... జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 15.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహాలలో పరిశుద్ధత పట్ల అరసత్వం వహించరాదని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వసతి గృహ నిర్వాహకులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారిలి, లతో కలిసి సంబంధిత ప్రత్యేక అధికారులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలనీ, వసతి గృహాల నిర్వహణ త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, తదితర సౌకర్యాలను కల్పించాలని, విద్యార్థినీ,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రత్యేక అధికారులు నిత్యం హాస్టల్ లను తనిఖీ చేయాలని సూచించారు,ఆహారం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలని, వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు అందిస్తున్న ఆహారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రతినిత్యం విద్యార్థి నీ విద్యార్థులను గమనిస్తూ ఉండాలని వారి యొక్క మానసిక ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు, షెడ్యూల్ ప్రకారము వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.రాష్ట్రస్థాయిలో ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై సమీక్ష సమావేశం, తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు,అవసరం ఉన్న చోట అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, నిర్మాణం, మరమ్మత్తులు చేయాలని కోరారు, ఆర్ఓ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు,క్లాస్, స్టడీ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, పరిసర ప్రాంతాలు ఎప్పటికీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జెడ్పిసిఓ పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చింతలపూడి వెంకటేశ్వరరావు గద్దె నీరజ జన్మదిన వేడుకలు...



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 15 (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయిబాబా మందిరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర్ రావు గద్దె నీరజ జన్మదిన వేడుకలను సభ్యుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వైరా లయన్స్ క్లబ్ మహిళ కోఆర్డినేటర్ గద్దె నీరజ జన్మదిన పురస్కరించుకొని ఆమె సహకారంతో మిట్టపల్లి లక్ష్మీ అనే మహిళకు కుట్టు మిషన్ ను అందించారు. మధ్యాహ్నం 12 గంటలకు వైరా మండలం గొల్లపూడి గ్రామంలో వృద్ధుల ఆశ్రమంలో కొణతాలపల్లి సుజిత్ మామగారైన కీర్తిశేషులు బొజ్జ మురళీకృష్ణ జయంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయిబాబా మందిరంలో జరిగిన ఇరువురి పుట్టినరోజు వేడుకల కు లయన్స్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సభ్యులందరూ తమ తమ పుట్టినరోజులు పెళ్లి రోజులను సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించాలని తద్వారా మానసిక సంతృప్తి కలుగుతుందని ఆయన తెలిపారు. సంపాదనలో కొంత భాగం సేవా కార్యక్రమాలకు వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత కే సరిత పి శ్రావణి పి జిజేష విష్ణువర్ధన్ రావు కొల్లా రాంబాబు మరియు కొణతాలపల్లి సుజిత్ మౌనిక సజిత మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పొదుపు తోనే ఉజ్వల భవిష్యత్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్) జనవరి 15: నేటి పొదుపు భవిష్యత్తులో పరపతి సంఘం సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుందని శ్రీ శివాజీ ఆరె క్షత్రియ సహకార పొదుపు సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గాజులపాటి మైసారావు, మోర్తాల మహేందర్ అన్నారు. బుధవారం మండలంలోని ఇబ్రహీంపూర్ లోఆరె క్షత్రియ సహకార పొదుపు సంఘం 24 వార్షిక సమావేశంలో వారు మాట్లాడారు. అత్యవసర సమయంలో పొదుపు భరోషాగా ఉంటుందన్నారు. సంఘంలోని 32 మంది సభ్యుల ఐక్యతతోనే ప్రతి సభ్యుడు రూ.2 లక్షల రుణంతో పాటు రూ 50 వేల పంట రుణం పొందుతున్నారన్నారు. రెండున్నర దశాబ్దాలుగా దిగ్విజయంగా ముందుకు సాగుతున్న పొదుపు సంఘం అందరికి ఆదర్శంగా నిలిచిందని వారు పేర్కొన్నారు. సమావేశంలో సంఘం ప్రతినిదులు ఇంగోళ్ల మల్లేష్, మోర్తాల ప్రభాకర్, కుర్తాల రాజు, గాజులపాటి లక్ష్మయ్య, తానాజీ, గుజుల మైసారావు, హెమేందర్, యాదగిరి, ఉప్పమ్మ, శ్రీను, నరేష్, సంపత్, కిషన్ రావు, అరుణ, సోంమల్లయ్య, మల్లయ్య, సుధాకర్.. వెములయ్య, భాస్కర్, రాజ్ కుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి సందర్భంగా భద్రాద్రి జిల్లా కలెక్టర్ ఎస్పీ లను కలసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జనవరి 15 (అక్షరంన్యూస్)

సంక్రాంతి పర్వదినం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజ్ అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ లను రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి వారికి బొకే ఇచ్చి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతి వర్ధన్, ఉండేటి దనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో వైభవంగా మకరజ్యోతి దర్శనం..

### పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 15 (అక్షరంన్యూస్)

మకర సంక్రాంతి సందర్భంగా పలు దేవాలయాల్లో పూజల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు. మకర సంక్రాంతి సందర్భంగా అయ్యప్ప స్వామి దీక్ష పరులు పవిత్రంగా చేసుకునే మకరజ్యోతి దర్శనాన్ని కనుల పండుగల నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన లిఅయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన పూజారి మాధవన్ నంబూద్రి, సహాయ పూజారి బృందావనం నరసింహ మూర్తి ల ఆధ్వర్యంలో తెల్లవారు జాము నుండే పూజలు నిర్వహించారు. శబరిమలై జ్యోతి దర్శనం మాదిరి పాల్వంచ అయ్యప్ప స్వామి దేవాలయంలో జ్యోతి దర్శనం నిర్వహించారు. మకర జ్యోతి దర్శనంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. దేవస్థానం ట్రస్ట్ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, కనగాల రాంబాబు, బందెల శ్రీనివాస్, కాల్వ భాస్కరరావు, మిర్యాల కమలాకర్, భక్తులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

### సంక్రాంతి సందర్భంగా దేవాలయాల్లో పూజలు చేసిన కొత్వాల దంపతులు..

మకర సంక్రాంతి సందర్భంగా మంగళవారం కొత్వాల తో పాటు సతీమణి కొత్వాల విమలాదేవి దంపతులు, కుటుంబ సభ్యులు పాత పాల్వంచ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, మైసమ్మ తల్లి దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

## భోగి పళ్ళు కార్యక్రమంలో రేచర్ల మోక్షిత్ కి అశీర్వాదం...



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా,15 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వార్డు రేచర్ల బజార్లో సంక్రాంతి సందర్భంగా రేచర్ల శ్రీకాంత్ మాలిక దంపతుల కుమారుడు చిన్నారి రేచర్ల మోక్షిత్ కి భోగి పండ్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మోక్షిత్ ని రేగి పళ్ళ పోసి ఆశీర్వదించారు. సంక్రాంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం ప్రజాపక్షం వైరా రిపోర్టర్ పులి కృష్ణార్జున, శ్యామ్,పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మధిరలో ప్రజలను ఆకట్టుకున్న గోవిందా హరి గోవిందా ముగ్గు..




ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 15 (అక్షరంన్యూస్)

సంక్రాంతి సందర్భంగా మధిరలో గోవిందా హరి గోవిందా అంటూ ఇంటి ముందు వేసిన ముగ్గు మదరి లో ఎంతోమందిని ఆకట్టుకుంది. అఖిల భవాని అనే మహిళ ఈ ముగ్గును ఎంతో ఓపికతో సుందరంగా వైభవంగా తిరపతి వెంకటేశ్వర స్వామి ఆలయం గేటు తెరిస్తే ఏ విధంగా వెంకటేశ్వర స్వామి కనిపిస్తాడు ఆ విధంగా ముగ్గురు తీర్చిదిద్దడం జరిగింది. అఖిల భవాని ఇంటి ముందు వేసిన ముగ్గు ప్రతినోట చర్చించనీయంగా కావడంతో పెద్ద ఎత్తున ముగ్గును చూసేందుకు ప్రజలు కదలి వచ్చారు.

## సిపిఎం ఆధ్వర్యంలో 25వ డివిజన్లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ పోటీలు..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 15 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరం 25వ డివిజన్ సి.పి.ఎం పార్టీ శాఖల ఆధ్వర్యంలో కుమ్మరి బజారులో ఆనంద ఉత్సాహాలతో సంక్రాంతి సంబరాలు జరిగాయి..ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్ పోటీలకు పెద్ద సంఖ్యలో మహిళలు యువతీ యువకులు పాల్గొని సంక్రాంతి సంబరాలను కూచిపూడి నాట్యంతో చిన్నారులు మైథిలి. నిరుపమ లతో ప్రారంభించారు.పోటీలు అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.పి.ఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు ప్రసంగిస్తూ సంక్రాంతి పండుగ అంటేనే రైతుల పండుగని ఢిల్లీలో రైతు నాయకుడు 48 రోజుల నుండి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వ్యవసాయాన్ని కార్పొరేట్లకు ధారాతత్వం చేయుటకు కొత్త కొత్త చట్టాలను తీసుకొచ్చి రైతులను నడ్డి విరిచే విధంగా పనిచేస్తున్నాయి.. వీటిని తిప్పి కొట్టడానికి పంజాబ్ రైతాంగానికి మద్దతుగా మనందరం కలిసి ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడానికి ఎన్ని నిర్బంధాలు ఎదురైన వాటిని పరిష్కరించడానికి ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వంజాకుల లక్ష్మీనారాయణ, ఎం ఏ జబ్బర్, నాగిశెట్టి.యాదగిరి, కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ , పుల్లారావు, బేగం కూరపాటి శ్రీనివాస రావు , నాగుల్ మీరా, ఉమ్మినేని రాంబాబు పుట్ట రవి సత్తార్మియా మహిళా సంఘం ఐద్వా వన్ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు ఫరీదా భాగం అజిత శాఖ సభ్యులు నర్సింగ్ కృష్ణారావు బెందారపు రవి శ్రీలత శ్రీను పద్మ ముళ్లపాటి రామారావు కళావతి వెలిశెట్టి ఉష భవాని జడ్జెస్ గా అడ్వకేట్ రామలక్ష్మి చల్ల భాగ్యశ్రీ పాల్గొన్నారు. విజేతలకు పెద్ద ఎత్తున బహుమతి ప్రధానం చేశారు.

## సంక్రాంతి వేడుకలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 15 (అక్షరంన్యూస్)

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజలు, ఖమ్మం జిల్లాలోని ప్రియతమ మంత్రుల నాయకత్వంలో ఖమ్మం జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారని హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇల్లు, వ్యవసాయ కూలీలకు 6000 రూపాయలు చొప్పున సాయం, కొత్తగా రేషన్ కార్డులు మంజూరి, మరియు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీల పథకం అమలవుతున్నాయని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నూతన పథకాలతో ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహనాయక్, శీలం పుల్లయ్య, ఎల్.హెచ్ పి ఎస్ మండల మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, యువజన నాయకులు బాదావత్ నాగరాజు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, షేక్ రబ్బానీ పాషా, బద్దల శేఖర్, మేకల లక్ష్మీనారాయణ, గుగులోత్ రవి బాదావత్ రవి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేల సారవంతానికి రైతులు పీఎస్బీ ని వినియోగించాలి ...

### ఖమ్మం అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి ...



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 15 (అక్షరంన్యూస్)

రైతులు పాస్పరస్ సాల్యూ బులైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్బీ) వాడటం ద్వారా నేల సారవంతం అవుతుందని ఖమ్మం అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి అన్నారు. పీఎస్బీ వినియోగం ద్వారా వరి, పెసర పంటలలో అధిక ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. బుధవారం వి వెంకటయపాలెం రైతువేదికలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా రైతు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఫాస్పరస్-సొల్యూబిలైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్బీ) వ్యవసాయానికి, కమతాల్లో మట్టి ఆరోగ్యానికి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఇవి మట్టిలో ఉన్న అసొల్యూబుల్ ఫాస్పరస్‌ను పంటలు ఆహారం తీసుకోగలిగిన సొల్యూబుల్ రూపాలకు మార్చుతాయన్నారు.క్లస్టర్ లో ఈ పథకం ద్వారా 35 ఎకరాల్లో వరి, అపరాలు పండించే రైతులకు 50 శాతం సబ్సిడీతో పీఎస్బీని అందిస్తున్నామన్నారు. ఈ పీఎస్బీ ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# క్రీడలకు కేసీఆర్ గత సర్కార్ ఎంతో ప్రాధాన్యత ఇచ్చింది..

**తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.ఆంజనేయులు గౌడ్**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి15/అక్షరం న్యూస్:-మండల పరిధిలో అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన అయిజ ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకాపురం రాముడు మరియు కౌన్సిలర్ సీఎం సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలిసి హాజరై శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణ వల్ల యువకుల మధ్య స్నేహబంధం పెరగడంతో పాటు ఆటల పట్ల పట్టుదల పెరుగుతోందని అన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని,భవిష్యత్తులో ఇలా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి గద్వాల ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడ నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి అని కోరారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే,ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు,గెలిచాము అని గర్వపడవద్దు అని అన్నారు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడి, ఓడిపోయినా ఓటమి వజయానికి నాందిగా భావించాలని గత కేసీఆర్ ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తు చేశారు అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకాపురం రాముడు, మున్సిపాలిటీ కౌన్సిలర్ సీఎం సురేష్,గద్వాల గ్రంథాలయ మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్.కిషోర్,జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,ఐపీఎల్ టోర్నమెంట్ నిర్వాహకులు, న్యాయవాది వెంకటేష్, రామకృష్ణ, ప్రసాద్, మాల మల్లికార్జున, నవదీప్, కరాటే వేణు,క్రీడాకారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు సాంప్రదాయాలకు ప్రతీకలు

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -15(అక్షరం న్యూస్ )

ముగ్గుల పోటీలు సాంప్రదాయాలకు ప్రతీకలు అని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు అత్యంత ఘనంగా మంగళవారం నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో యువతులు, మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. సంక్రాంతి సంబురాల్లో భాగంగా స్థానిక శివ కేశవ ఆలయంలో ముందుకు నిర్వహించిన రంగవల్లి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నది. సంక్రాంతి పండుగను సూచించేలా వివిధ ఆకృతులు, ఆకర్శించే రంగులతో మహిళలు ఉత్సాహంగా ముగ్గులను వేశా రు. మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు. విజేతలను ప్రకటించి,నలుగురికి బహుమతులు అందజేశారు. ప్రతి మహిళకు ప్రోత్సాహ బహుమతులు అందచేశారు .

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గులు వేయడం మన సంస్కృతిలో ఒక భాగమన్నారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా మహిళలకు సంప్రదాయ ముగ్గుల పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు.ముగ్గుల పోటీలు ఐక్యతకు, ఆప్యాయతకు నిదర్శనమన్నారు.ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. సంక్రాంతి పండుగ ప్రకృతి పండుగ అని తెలిపారు. సాంస్కృతిక అంశాలు మానసిక వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ఎంతగానో దోహదపడుతాయని తెలియజేశారు.ఈ సందర్భంగా ముగ్గుల పోటీకి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు

ఈ కార్యక్రమంలో శివకేశవ ఆలయ కమిటీ చైర్మన్ ఎలసాని దేవయ్య ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్రాల వాహనాల డికొనడంతో ఒక్కరు మృతి

**మద్నూర్ / జనవరి 15 ((అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

మద్నూర్ మండలం సోనాల రోడ్డు లో రెండు ద్విచక్రాల వాహనాలు ఎదురు ఎదురుగా డికొనడం తో ఒక్కరు మృతి చెందటం జరిగింది. మృతి చెందిన వ్యక్తి గోజెగావ్ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త లక్ష్మణ్ దేశాయి (39) గా గుర్తించడం జరిగిందని మద్నూర్ ఎస్. ఐ. కొండా విజయ్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. లక్ష్మణ్ దేశాయి రోడ్డు ప్రమాదం లో మృతి చెందటం పట్ల కుటుంబ సభ్యులు, బందు మిత్రులు, వ్యాపారస్తులు, రైతన్నలు, తీవ్ర ద్రిగ్బందికి లోనుకావడం జరిగింది. నిర్లక్ష్యం అతివేగం మూలంగా రోడ్డు ప్రమాదం సంబవించడం జరిగిందని మండల వాసులు చర్చించుకోవడం జరుగుతుంది. రవాణా శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాన కల్పిస్తున్న వాహనదారులలో మార్పు రాకపోవడం తో రోడ్డు ప్రమాదాలు పునవృత్తం కావడం జరుగుతుంది. గత వారం రోజు క్రితం సోనాల బైపాస్ రోడ్డు ప్రమాదం లో ఆటో ద్విచక్రం (స్కూటీ )ని డికొనడం తో స్కూటీ పై ప్రయాణం చేస్తున్నావ్ సుధీర్ దేశముఖ్ తారోడెకర్ మృతి చెందిన సంఘటన పాఠకులకు తెలిసిన విషయం. వాహన దారులు తప్పకుండ హెల్మిట్ పెట్టుకొని వాహనాలు నడపాలని మద్నూర్ ఎస్. ఐ. కొండా విజయ్ వాహనదారులకు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

# ప్రజా పాలన పథకాలపై అవగాహన సదస్సు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -15(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల అభివృద్ధి కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి కే అర్ లత ఆధ్వర్యంలో ఈ నెల 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లు) విధివిధానాలపై వివిధ శాఖల సిబ్బంది కి అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16 నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వే లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలనిసూచించారు , అలాగే 16 నుంచి 20 వరకు లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీ, 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలనిఅన్నారు ,, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను, కంట్రోల్ రూం లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, ఈ సర్వే, గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు

గ పథకాలకు అర్హులైన వారిని గుర్తించడంలో నిర్లక్ష్యం వహించకుండా పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీలత ఎంపీడీవో బీరయ్య మండల రెవెన్యూ అధికారి సురేష్ ఏపీవో ఆనంద్ మండల వ్యవసాయ అధికారి ఇరిగేషన్ అధికారులు గ్రామ ప్రత్యేక అధికారులు ఏఈవోలు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు

# మెనూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ వేడుకలు సంప్రదాయం గా నిర్వహణ



మద్నూర్ / జనవరి 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో వ్యవసాయ రైతన్నలు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . మెనూర్ గ్రామానికి చెందిన జంషెట్ వార్ అశోక్ పటేల్ వ్యవసాయ పంట పొలంలో సంక్రాంతి పండుగ సంప్రదాయం , సాంస్కృతి ఆచారంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు . మంగళవారం రోజు న అశోక్ పటేల్ పొలంలో కుటుంబ సభ్యులు లక్ష్మీ పూజ , పంచ్ పాండవులకు నైవేద్యం , పూజలు నిర్వహించడం జరిగింది . సంక్రాంతి ఉత్సాహం వేడుకలకు వచ్చినటువంటి బందు మిత్రులు సంక్రాంతి రోజున చేసినటువంటి వంటలు , పోలేలు , భోజనాలు అందించడం జరిగింది . పంట పొలాల్లో బందు మిత్రులు గాలి పాటలు ఎగురవేసి సంక్రాంతి పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. మద్నూర్ ఎస్ ఐ. విజయ్ కొండ సంక్రాంతి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. . పండుగ కార్యక్రమంలో అశోక్ పటేల్ జంషేడ్ వార్, అమూల్, అకుల్ వార్ పండరి, మాజీ ఎంపీటీసీ రామన్న, నిసార్ పటేల్, రైస్ ఖాన్, బషీర్, షేర్ ఖాన్ , , అఫ్సర్ , , మాధవ్ పటేల్ , రొడ్డవార్ వినోద్ పటేల్, సాయి బాబా, తురాబ్ ఖాన్ , అశోక్ , తదితరులు సంక్రాంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది. సంక్రాంతి పండుగ వేడుకకు వచ్చిన వారందరికీ అశోక్ పటేల్ జంషెడ్ వార్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# మద్నూర్ కేంద్రంలో సంక్రాంతి పండుగ ఘనంగా నిర్వహణ





మద్నూర్ /జనవరి 14 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు జుక్కల్ నియోజక వర్గంలో వ్యవసాయ రైతన్నలు సంక్రాంతి పండుగ సాంస్కృతిక సంప్రదాయం గా నిర్వహించుకోవడం జరుగుతుంది. మద్నూర్ మండల కేంద్రంలోని పశు వైద్యుడు విజయ్ బండివార్ కుటుంబ సభ్యులు సంక్రాంతి పండుగ ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యులతో కలిసి పండుగను నిర్వహించుకోవడం జరుగుతుంది. బండివార్ సంజు మహారాష్ట్ర బ్యాంకు లో ఉద్యోగం ఉండటం తో అక్కడనే నివసించడం జరుగుతుంది. చిన్న తమ్ముడు పశు వైద్యుడు విజయ్ బండివార్ స్థానికంగా ఉండి ఉద్యోగ రీత్త డ్యూటీకి వెళ్ళిరావడం జరుగుతుంది. ఇద్దరు అన్నదమ్ముల యొక్క సతీమణిలు ఒక్కరు నాందేడ్ లో అరుణ పాటిల్ (సర్కిల్ ఇన్స్పెక్టర్ ) బాంస్కడ్ డిపార్ట్మెంట్ లో సి. ఐ. గా విధులు నిర్వహించడం జరుగుతుంది. పెద్దన్న బండివార్ సంజయ్ సతీమణి ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ధరసరా, సంక్రాంతి పండుగలకు మద్నూర్ కేంద్రంలో ఆయా పండుగలలు కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించుకోవడం ఆదర్శంగా నిలువడం జరుగుతుంది. పశు వైద్యుడు విజయ్ బండివార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ యొక్క విశిష్టత తెలియజేయడం జరిగింది. ప్రజలకు సంక్రాంతి భోగి పండుగ తెలుగు గిళ్లలోకి ఆనందాల హరివిల్లును మోసుకొస్తుంది , కష్టాలు భోగి మంటల్లో ఆహుతై సంక్రాంతి కొత్త ఆశల కిరణాలు చిగురిస్తయని , భోగి వెలుగులతో జీవితంలోకి కొత్త కాంతులకు ఆహ్వానం పలుకుతూ ప్రతి ఇంటా సిరుల పంట పండలని, భోగ బాగ్యాలు లభించాలని పశు వైద్యుడు విజయ్ బండివార్ సంక్రాంతి పండుగ ఉమ్మడి మండలాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాతి పండుగ రోజున అన్ని వర్గాల వారు కలిసి మెలిసి నిర్వహించుకునే పండుగ అనీ తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలోని ప్రజలు భోగి, సంక్రాంతి పండుగ ఆనందమయంగా , పతంగులు ఆకాశంలో ఎగిరేసి పండుగను ఉత్సాహంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.

# అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా ముళ్లపాటి జన్మదిన వేడుకలు..




ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 15 (అక్షరంన్యూస్)

చిరుదరహాసి, నిగర్వినిరాడంబరుడు, స్నేహశీలి, నిత్య కృషీవలుడు, నిరంతర శ్రామికుడు, ప్రజా సేవలో తరిస్తున్న నాయకుడు వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్లపాటి. సీతారాములు జన్మదిన సందర్భంగా వైరా 12వ వార్డు నందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు యువత, అభిమానుల ఆధ్వర్యంలో ముళ్లపాటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైరాలోని ఆయన నివాసముందు జన్మదిన కేక ను ఏర్పాటు చేసి వారి సమక్షంలో కేకులు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇలాంటి జన్మదినోత్సవ వేడుకలు శత వసంతాలు మంచి ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని ఆ భగవంతుడు అష్టైశ్వర్యాలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు.

## కుర్నవల్లిలో ఘనంగా సంభాని జన్మదిన వేడుకలు..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ, 15 (అక్షరంన్యూస్)

ఆర్థిక సంబంధాలతో కూడుకున్న నేటి రాజకీయ వ్యవస్థలో నిస్వార్థ,నిరాడంబర నాయకుడు సంభాని చంద్రశేఖర్ మాత్రమే అని ఆయన అభిమాని అయిలూరి వెంకట చలపతి రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చలపతి రెడ్డి మాట్లాడుతూ 1983లో పాలేరు నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయ రంగ ప్రవేశం చేసిన చంద్రశేఖర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా,పిసిసి వైస్ ప్రెసిడెంట్ గా కొనసాగాడని తెలియజేశాడు. ఉమ్మడి రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా కొనసాగిన ఆయన ఎప్పుడు హంగు,ఆర్భాటాలకు తావివ్వలేదని,ఆది నుంచి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం కల్పించాడని ఆయనకు గుర్తు చేశాడు.అనంతరం అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేశారు. అయిలూరి రామశేసిరెడ్డి,సామ్రాట్ రెడ్డి,గుర్రాళ్ళ గోపాలకృష్ణ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 15/ అక్షరం న్యూస్ : భద్రాచలం ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ కుమార్ ని ఈరోజు భద్రాచల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఏఎస్పీ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు. భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, భద్రాచల పట్టణ హొటల్లో అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి, పట్టణ ప్రముఖులు ధనకొండ ప్రసన్న,గుండ అశోక్,పునీత్ పాల్గొన్నారు.

# రోడ్ల ఇండ్ల ను మంజూరు చేయాలి కోరుతూ మంత్రిని కలిసి తల్లాడ మండల నాయకులు..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ,15 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని గండుగులపల్లి లోని నివాసంలో మర్యాదపూర్వకంగా వెంగన్నపేట మాజీ ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్ రావు. మాజీ సర్పంచ్ అనుమోలు బుద్ధిసాగర్. తెలగవరం కాంగ్రెస్ నాయకులు తూము నరసింహారావు కలసి ఎంపీటీసీ పరిధిలోని వెంగన్నపేట. ముర్వా గూడూర్. వెంకటరమణ తండా. రేజర్ల తెలగవరం గ్రామాలకు చెందిన రోడ్లు, ఇండ్ల ను కేటాయించాలని మంత్రి కోరారు.సందర్భంగా సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. మంత్రిగారు సానుకూలంగా స్పందించినారు.

# ప్రత్యర్థి ప్రోద్బలంతోనే హైకోర్టులో పిటిషన్ దాఖలు

**గౌరవ న్యాయం స్థానంపై సంపూర్ణ విశ్వాసం ఉంది కొత్తగూడెం ఎమ్మెల్యే :కూనంనేని సాంబశివరావు**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.15/అక్షరం న్యూస్: కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభకు ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి తన అఫిడవిట్లో తప్పులు ఉన్నాయని రాజకీయ ప్రత్యర్థి ప్రోద్బలంతో ఒక వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని ఈ పిటీషన్లోని ఆరోపణలకు ప్రాధమిక ఆధారాలు లేవని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సుప్రీం కోర్ట్ బుధవారం తీసుకున్న నిర్ణయంపై కూనంనేని స్పందిస్తూ... సదరు వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్లో ఎలాంటి ప్రాధమిక ఆధారాలు లేవని సుప్రీమ్ కోర్టులో పిటిషన్ వేయడంతో స్పందించిన సుప్రీం కోర్ట్ ఈ కేసును హై కోర్టులోనే తేల్చుకోవాలని ఉత్తర్వులు జారీ చేసిందని కూనంనేని తెలిపారు. ఈ కేసుపై విచారణ హైకోర్టులోనే కొనసాగుంతుందని, ఈ రోపణలపై అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించిన కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు ఆందోళ చెందాల్సిన అవసరం లేదని, స్వార్ధపు ఆలోచనలతో ఓటమి చెందిన ఒక రాజకీయ ప్రత్యర్థి ప్రేరణతో హైకోర్టులో వేసిన ఈ కేసు వీగి పోతుందని, న్యాయస్థానంపై తనకు విశ్వాసం ఉందని, అంతిమంగా న్యాయం గెలుస్తుందని కూనంనేని ధీమా వ్యక్తం చేశారు.

## ఆహ్లాదం మాటున విషాదం.... పతంగులు కాకూడదు... పెను ప్రమాదాలు

**మురళీమోహన్ కుమార్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 15/ అక్షరం న్యూస్ : సంక్రాంతి అంటే తెలుగు రాష్ట్రాల లో కోడిపందాలకే ఎంత క్రేజ్ ఉందో అందరికి తెలుసు,వాటి తో పాటు తెలంగాణ లో ముఖ్యంగా భాగ్యనగరం లో పతంగులకు అంతే క్రేజ్ ఉంది. సరదా కోసం ఎగరేసే పతంగులు గత కొద్ది సంవత్సరాలుగా అమాయక ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్నాయి..తెలిసో తెలియకో చిన్నారులు, యువకులు చేసే చిన్న పొరపాట్ల వల్ల తీవ్ర గాయాలతో పాటు కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా హరిస్తున్నాయి.. ఈ పతంగులకు వాడే గాజు సీసా పొడి తో తయారుచేసిన ప్రత్యేక వైరుతో(చైనా మంజా) చేయబడి ఉండటం వల్ల పొరపాటున గాలిపటం ఎగరవేసినప్పుడు ఆ వైరు తెగి పలు పక్షులకు మరియు మనుషులకు తీవ్ర గాయాలతో పాటు అనేక ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. గత కొద్ది సంవత్సరాల డేటాను పరిశీలిస్తే ప్రతి సంవత్సరం సంక్రాంతికి అమాయకమైన ప్రజలు పదుల సంఖ్య లో పాణాలు కోల్పోతున్నారు. అంతేకాకుండా ఈ అమాయక ప్రజల్లో కొన్నిసార్లు అధికారులు , ఆర్మీ జవాన్లు కూడా ఉండటం గమనార్హం... ప్రభుత్వం వైపు నుండి చైనా మాంజ్యాలు అమ్మకూడదని నిషేధం వున్నా కాసుల కక్కుర్తి తో కొన్ని ఏళ్ల నుండి నిల్వ ఉన్న ఈ దారాలను తక్కువ రేట్ కి విక్రయిస్తూ ఉండటం వల్ల ప్రజలు ఏది చైనా మాంజో, ఏది దారమో తెలియక అయోమయ పరిస్థితిలో తక్కువ రేటుకు వస్తుందని కొంటున్నారు. ప్రభుత్వం నుంచి కేవలం నిషేధం ఒకటే కాదు పర్యవేక్షణ మరియు వ్యాపారస్తులకు మార్గని దేశాలు ,కఠిన చర్యలు, జరిమానాలను కఠిన తరం చేస్తేనే రాబోయే రోజుల్లో ఈ యొక్క ప్రమాదాలను మనము చాలా వరకు తగ్గించవచ్చు ఇక ఆలస్యం చేయకూడదు ఆల్రెడీ 2025 లో సంక్రాంతికి కొంతమంది ఇటీవలే ఖమ్మం జిల్లాలో తీవ్ర గాయాలయ్యాయి అలాగే తెలుగు రాష్ట్రాల్లో మొదటి ప్రాణాపాయ నమోదైంది.. ప్రభుత్వమే కాదు, ఇటు స్వచ్ఛంద సంస్థలు, మీడియా వారు ఇతరప్రముఖులు కూడా ఈ చైనా మాంజా గురించి పలు రకాల ప్రకటనలు, వీడియోలు, సోషల్ మీడియా ద్వారా కూడా అవగాహన కల్పించి ప్రజలకు జాగ్రత్తలతో పాటు వ్యాపారస్తులు కూడా సూచనలు చేయాలని మనవి...ఒక మంచి పనికి మాట సాయం అనేది చాలా అవసరం మాట సాయంతో పాటు నలుగురికి తెలిసేలాగా ఈ విషయాన్ని తెలియజేయడం కూడా అంతే ముఖ్యం. మంచిని పంచుదాం.. మంచిని పెంచుదాం ...సాటి మనుషుల యొక్క భద్రతకు మనము బాధ్యత తీసుకుందాం...

# ఎంపీ అరవింద్ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు..

- **1983 నుండి ఈ నాటి వరకు నా రాజకీయ జీవితం తెరచిన పుస్తకం..**
- **మంత్రి తుమ్మల**
- **నిజామాబాద్ లోక్‌సభ సభ్యుడు ధర్మపురి అరవింద్ కి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ**



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 15 (అక్షరంన్యూస్)

నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిన సందర్భంగా నాపై మీరు చేసిన అనుచిత వ్యాఖ్యలపట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ... ఎంపీ ధర్మపురి అరవింద్ ..నిజామాబాద్ రైతుల సుదీర్ఘ పోరాటం, చిరకాల నిరీక్షణ తర్వాత కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగానే కాక, ఒక రైతుగా నాకు ఎంతో ఆనందాన్ని కలిగించిన అంశం ఇది. ఈ సందర్భంగా... పార్టీ, ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశాను.

ఈ సందర్భంగానా రాజకీయ జీవితం గురించి మీరు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం... ఆక్షేపణీయం. ఈ స్థాయికి దిగజారి మీరు మాట్లాడతారని నేను ఊహించలేదు. నా రాజకీయ ప్రస్థానం పట్ల అవగాహన రాహిత్యమో, సమాచార లోపమో తెలియదు కానీ మీ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు.

1983 నుండి ఈ నాటి వరకు నా రాజకీయ జీవితం తెరచిన పుస్తకం. పదవుల కోసం, పార్టీ టికెట్ల కోసం ఏ నాడు, ఏ నాయకుడి వద్ద నేను మోకరిల్లింది లేదు... ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నది లేదు. 40 ఏళ్ల నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రతిక్షణం ప్రజాహితమే తప్ప వ్యక్తిగత స్వార్థం లేదు... ఇకపై ఉండబోదు కూడా! ఆ నాడు శ్రీ నందమూరి తారక రామారావు లాంటి మహానుభావుడి నుండి నేడు శ్రీ రేవంత్ రెడ్డి వరకు ఏ కేబినెట్ లో పని చేసినా, ఏ హెూదాలో విధులు నిర్వర్తించినా రాష్ట్ర అభివృద్ధి, రైతులు సంక్షేమం, పేదల పక్షపాతం తప్ప నాకు మరో ఎజెండా లేదు. శ్రీ చంద్రబాబు నాయుడు కావచ్చు... శ్రీ చంద్రశేఖర్ రావు కావచ్చు...రాజకీయంగా, సిద్ధాంత పరంగా నాతో విభేదించవచ్చు కానీ... ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల నా కమిట్ మెంట్ ను ప్రశ్నించలేదు. నాయకుడు ఎవరైనా, పార్టీ ఏదైనా ప్రజాహితమే నా అభిమతంగా పని చేశాను. నన్ను పార్టీలో చేర్చుకోండి, నాకు టికెట్ ఇవ్వండి, నాకు పదవి ఇవ్వండి అని ఈ 40 ఏళ్ల ప్రయాణంలో ఏ నాడు, ఎవరిని అడిగింది లేదు. నా వల్ల సమాజానికి మంచి జరగుతుంది, నా పని తీరుతో రాష్ట్రానికి మేలు జరుగుతుంది అని భావించి, విశ్వసించి ఆయా పార్టీలు, నాయకులు నన్ను కోరుకున్నారు, ప్రజలు ఆదరించారు తప్ప... నేను ఏ పార్టీ గుమ్మం ముందు, ఏ నాయకుడు వద్ద సాగిలపడింది లేదు.

ఈ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఉమ్మడి రాష్ట్రంలోనైనా, తెలంగాణ రాష్ట్రంలోనైనా ఏ మూలకు వెళ్లినా అక్కడ అభివృద్ధి ఆనవాళ్లలో నా గుర్తులు కనిపిస్తాయి. సాగునీటి ప్రాజెక్టులైనా, జాతీయ రహదారులైనా వాటి నిర్మాణంలో నా పాత్ర, నా శ్రమ ఉంటుంది. శిలా ఫలకాలపై నా పేరు కనిపిస్తుంది.

మీరు పుట్టి పెరిగిన నిజామాబాద్ జిల్లాలోనే కౌలాస్ నాలా, సింగీతం కల్యాణి, లక్ష్మీ కెనాల్, శారదా సాగర్, లక్ష్మీ సాగర్, ఇందల్వాయి, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ రూపకల్పన నుండి పూర్తి చేయడం వరకు ఉమ్మడి రాష్ట్రంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జరిగినవే. ఆ సమయంలో మీ నాన్నగారు ఉన్నారు, మీరు ఎక్కడ, ఏ పార్టీలో ఉన్నారో కూడా నాకు తెలియదు. స్వర్గీయ –పీవీ నర్సింహారావు హయాంలో వరద కాల్వ మంజూరు చేయించడంలో నా పాత్ర గురించి మీ జిల్లా ప్రజలను, నాయకులను అడిగి తెలుసుకుంటే మంచిది.

ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మాణమైన, నిర్మాణంలో ఉన్న ఏ జాతీయ రహదారి తీసుకున్నా వాటి మంజూరులో, నిర్మాణంలో నా ప్రయత్నం, ప్రమేయం ఉంది. మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ నుండి కేంద్ర మంత్రులుగా పని చేసిన, చేస్తున్న శ్రీ నితిన్ గడ్కరి గారిని, శ్రీ కిషన్ రెడ్డి గారిని అడిగితే నా పాత్ర, ప్రమేయం గురించి వారే చెబుతారు.నా రాజకీయ జీవితం, నా వ్యక్తిత్వం గురించి మీ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ విద్యాసాగర్ రావు గారిని, శ్రీ లక్ష్మణ్ గారిని, శ్రీ బండారు దత్తాత్రేయ గారిని అడిగి తెలుసుకోండి. ముఖ్యమంత్రులు ఎవరైనా, వారి సహకారం తీసుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేశాను. జైకా నిధులతో %వా==% ప్రారంభించడం వెనుక నా పాత్ర ఉంది. రాష్ట్రంలో నిర్మించిన అన్ని రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులు (కాళేశ్వరం మినహా) నా ప్రమేయం లేకుండా జరిగింది లేదు.

మీరు మొదటి సారి ఎన్నికల్లో నిలబడినప్పుడు, ప్రజలకు రాసిచ్చిన బాండ్ పేపరు గురించి నేనెక్కడా ప్రస్తావించలేదు. ఎందుకంటే అప్పుడు నేను నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖకు సంబంధం లేదు. తాజాగా నేను వ్యవసాయ శాఖ మంత్రి హెూదాలో జాతీయ పసుపు బోర్డు సాధించుకోవడం నా బాధ్యతగా భావించి కేంద్రంపై ఒత్తిడి తెస్తూ వచ్చాను. పసుపు బోర్డు ప్రకటించిన సందర్భంగా ప్రధాన మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపాను. దీంట్లో మీకున్న అభ్యంతరం ఏమిటి? మీ ఆవేదన, ఆక్రోశం దేని కోసం? బోర్డు ప్రకటన, ఏర్పాటు విషయంలో మీరు సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించలేదు. ఐనా రైతుల ప్రయోజనాల దృష్ట్యా మేం సంయమనం పాటించాం. రాష్ట్ర ప్రభుత్వం తరపున బోర్డు ఏర్పాటు విషయంలో తగినంత సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఇదివరకే తెలియజేశాం. ఇక బోధన్ చక్కెర కర్మాగారం గురించి మీరు ప్రస్తావించారు. అది రాష్ట్ర పరిశ్రమల శాఖ పరిధిలోని అంశం. ఐనా మంత్రివర్గ సభ్యుడిగా నా వంతు ప్రయత్నం చేస్తాను. సంబంధిత మంత్రితో మాట్లాడి, ఏం చేయాలి, ఎలా చేయాలో అది చేస్తాం.

ఈ నేపథ్యంలో... స్థాయి దిగజార్చుకుని మీరు మాట్లాడిన మాటలు సరైనవి కావుఅని నేను భావిస్తున్నాను. రెండు పర్యాయాలు లోక్ సభ సభ్యుడిగా ఎన్నికైన మీరు ఇంతటి అధమ భాషను వాడటం సభ్యత అనిపించుకోదు. పరిపక్వతలేని మాటలు మాట్లడకుండా, కొద్దిగా సహనంతో, రాజకీయ పరిజానంతో మాట్లాడితే బాగుంటుందని హితవు పలుకుతున్నాను. మీ వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ... వాటిని మీ విజ్ఞతకే మంత్రి తుమ్మల నాగేశ్వరరావువదిలేస్తున్నారు.

# ఉర్సు ఉత్సవాలకు దర్గా ముస్తాబు



- **ఉర్సు మహెూత్సవాలను విజయవంతం చేయండి**
- **దర్గా ఉత్తరాధికారులు మొహమ్మద్ నసీర్, షేక్ దావూద్ పిలుపు**

ఖమ్మం, జిల్లాలో స్టాఫ్ రిపోర్టర్ జనవరి 15 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ మండలంలోని బారుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల హజరత్ సయ్యద్ యాఖూబ్ షాహవలీ (ఆరెంపుల) దర్గా ఉరుసు మహెూత్సవాలకు ముస్తాబైంది. సుమారు 120 సంవత్సరాల క్రితం ఈ దర్గాను ఆరెంపుల గ్రామానికి చెందిన దావూద్ అలీ స్థాపించారు. ఆనాటి నుండి నేటి వరకు కోరిన కోరికలు నెరవేరుతుండటంతో భక్తులు అధిక సంఖ్యలో దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ స్వామివారి దీవెనలు అందుకుంటున్నారు. ఉర్సు మహెూత్సవాల్లో భాగంగా గురువారం గంధం, శుక్రవారం ఖందిల్ వేడుకలను నిర్వహించేందుకు ముతవల్లి, దర్గా షరీఫ్ ఉత్తరాధికారులు ప్రత్యేక జాతర వేడుకలు నిర్వహించేందుకు దర్గాను, ప్రాంగణం, రహదారి పొడవునా రంగురంగుల విద్యుత్ దీపాలతో అంగరంగ వైభవంగా అలంకరించారు. ఈ రెండు రోజులపాటు జరిగే వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే దుకాణాలు, ఖవాలి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

### ఉర్సు మహెూత్సవాలను జయప్రదం చేయండి

గురు, శుక్రవారాలలో రెండు రోజులపాటు జరిగే ఉర్సు మహెూత్సవాలకు భక్తులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ముతవల్లి, దర్గా షరీఫ్ ఉత్తరాధికారులు మొహమ్మద్ నజీర్, షేక్ దావూద్ పిలుపునిచ్చారు. ఉర్సు మహెూత్సవాలను పురస్కరించుకొని బుధవారం దర్గా వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గురువారం రాత్రి ఎనిమిది గంటలకు ఆరెంపుల గ్రామంలోని ముతవల్లి ఇంటి నుండి గంధం తీసుకొని ఊరేగింపుగా బారుగూడెం లోని దర్గాకు చేరుకుంటారు. అలాగే శుక్రవారం రాత్రి 9 గంటలకు ఆరెంపులలోని ముతవల్లి (ఉత్తరాధికారుల) ఇంటి నుండి ఖందిల్ ను మేళ తాళాలు, నృత్య ప్రదర్శనలతో ఆరెంపుల, బారుగూడెం గ్రామాలలోని పురవీధులలో ఊరేగించుకుంటూ శనివారం ఉదయం ఐదు గంటలకు దర్గాకు చేరుకొని స్వామివారికి సమర్పిస్తారు. భక్తుల సౌకర్యార్థం ఖమ్మం బస్టాండ్ నుండి ఆర్టీసీ మేనేజర్ సహకారంతో బస్సు సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఆరెంపుల గ్రామ నాయకులు బండి జగదీష్,చింతమల్ల రవి,బారుగూడెం మాజీ సర్పంచ్ పల్లెర్ల పాండయ్యలు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సౌకర్యాలను కల్పించినట్టు తెలిపారు.ఈ సమావేశంలో ముజావర్లు ఎండి అర్ఫత్, ఎండి అర్ఫాన్, షేక్ అబ్బాస్, షేక్ ఖాన్,దాస వీరమౌళి, ఇరు గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే, ప్రమాదాలు నివారించుకోవచ్చు

**ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 15/ అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించుకోవచ్చని భద్రాచలం ఎంవిఐ సంగెం వెంకట పుల్లయ్య అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని బుధవారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ కార్యాలయంలో, లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించాలని, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడంతో పాటు హారన్ మ్రోగించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు ముందురోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంలలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609